తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :222 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 25 సోమవారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

## శాసనసభా పక్ష నేతగా హేమంత్ సోరెన్..

### 28న ప్రమాణం చేసే ఛాన్స్..!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన సీఎం, జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆదివారం ఆయన గవర్నర్ సంతోష్ గంగ్వార్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన గవర్నర్‌కు రాజీనామాను సమర్పించారు.జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన సీఎం, జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆదివారం ఆయన గవర్నర్ సంతోష్ గంగ్వార్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన గవర్నర్‌కు రాజీనామాను సమర్పించారు. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఇండియా కూటమి ఎమ్మెల్యేల మద్దతు లేఖను సమర్పించారు. సోరెన్ వెంట కూటమి నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 28న కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు.


వివరాలు 2లో



## సోషల్ మీడియాతో న్యాయమూర్తులను ప్రభావితం చేస్తున్నారు..!

### మాజీ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు..!

**తెలుగు వెలుగు ప్రతినిధి**



న్యాయమూర్తులు జాగ్రత్తగా ఉండాలని మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు. కేసుల తీర్పులను ప్రభావితం చేసేందుకు కొందరు సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారన్నారు. దానిపై అప్రమత్తంగా ఉండాలని అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత రోజుల్లో యూట్యూబ్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ కారణంగా 20 సెకన్ల ఆధారంగా అభిప్రాయాన్ని ఏర్పరచాలని కోరుకుంటున్నారని.. ఇది ప్రమాదకరమన్నారు. కోర్టుల నిర్ణయాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించేరందుకు ప్రతి పౌరుడికి హక్కు ఉందని.. అయితే, కోర్టు నిర్ణయాలను దాటి న్యాయమూర్తులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకున్న సమయంలో 'ఇది నిజంగా భావ ప్రకటన స్వేచ్ఛా? అనే ప్రాథమిక ప్రశ్నను లేవనెత్తుతుందన్నారు.


వివరాలు 2లో

## ఐపీఎల్ వేలంలో రికార్డు ధర పలికిన రిషబ్ పంత్..

### అయ్యర్‌కు కూడా భారీ ధర

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఐపీఎల్ 2025 మెగా వేలంలో భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ రికార్డు ధర పలికాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధికధరకు పంత్ అమ్ముడుపోయాడు. లక్నో టీమ్ పంత్‌ను రూ.27 కోట్లకు కొనుగోలు చేసింది. దాంతో ఐపీఎల్ 2024 టైటిల్ విన్నింగ్ టీమ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ రికార్డు బద్ధలైంది. 2లో





### అదానీ లంచాల వ్యవహారంపై

## పార్లమెంట్‌లో చర్చించాలి..

### అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ డిమాండ్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పార్లమెంట్ శీతాకాల సమావేశం సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ఆదివారం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది. అయితే, అదానీ గ్రూప్‌పై లంచం ఆరోపణలపై చర్చించాలని అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్ డిమాడ్ చేసింది. శీతాకాల సమావేశాల్లో విపక్షాలు ఈ అంశంపై చర్చకు పట్టుపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో సమావేశాలు స్తంభించే అవకాశం ఉండగా.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీకి కొత్త ఊరటనిచ్చాయి.

వివరాలు 2లో

**తెలుగు వెలుగు ప్రతినిధి**

మినీ అంగన్వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మినీ అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను తెలంగాణ మినీ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.మినీ అంగన్వాడీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మినీ అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను తెలంగాణ మినీ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మీ నేతృత్వంలో సమావేశమైన ఈ బృందం మినీ అంగన్వాడీల సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లింది.రాష్ట్రంలోని 3,989 మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, ఈ ప్రక్రియ పూర్తిగా అమల్లోకి రాలేదని కేటీఆర్‌కు సంఘం ప్రతినిధులు వివరించారు.

## మినీ అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి..

### కేటీఆర్ డిమాండ్

వివరాలు 2లో



### నిర్భయంగా అబద్ధాలు మాట్లాడే సీఎం రేవంత్‌కు

## డబుల్ పీహెచ్‌డీ ఇవ్వాలి..

### హరీశ్‌రావు సెటైర్లు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

అబద్ధాలు ప్రచారం చేయడంలో సీఎం రేవంత్ రెడ్డికి డబుల్ పీహెచ్‌డీ ఇవ్వొచ్చని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పట్టపగలే నిర్భయంగా గోబెల్స్ ప్రచారం చేస్తుంటాడని విమర్శించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటక, తెలంగాణలో గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని అన్నారు. మహారాష్ట్రలోనూ గ్యారెంటీ పేరుతో మోసం చేయబోయారని తెలిపారు. అక్కడకు వెళ్లి మహిళలకు 3 వేలు, రైతులకు రుణమాఫీ చేస్తామని హామీలు గుప్పించారని పేర్కొన్నారు.

వివరాలు 2లో




## ప్రభుత్వాలు శాశ్వతం కాదు..

## పోలీసులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హితవు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సీఎం రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాంకుంట్ల సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తి ప్రభుత్వ దవాఖాన మార్చురీలో ఉన్న సాయిరెడ్డి భౌతిక కాయానికి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాళులర్పించారు. సాయిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు.అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తన చావుకు సీఎం రేవంత్ రెడ్డి బ్రదర్స్ కారణమని సాయిరెడ్డి తన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారని తెలిపారు. అయినప్పటికీ పోలీసులు 108 బీఎన్ఎస్ కింద కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం బ్రదర్స్ రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వాలు శాశ్వతం కాదని.. రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వహించాలని పోలీసులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హితవు పలికారు. సాయిరెడ్డి మృతికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్యాయానికి గురైన వారి తరఫున బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.



## క్యాన్సర్ పనిపడుతున్న కొవిడ్!

### తీవ్రతను తగ్గించేలా పని చేస్తున్న ఇన్ఫెక్షన్


### క్యాన్సర్ కణాలపై పోరాడే మోనోసైట్ల ఉత్పత్తి

### ఇంగ్లండ్ శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కొవిడ్ సోకడం వల్ల ఆరోగ్యానికి కలిగే దుష్ప్రభావాలే కాదు.. మొదటిసారిగా కొవిడ్ ఇన్ఫెక్షన్‌తో ఒక ప్రయోజనం ఉందని చెప్తున్నారు ఇంగ్లండ్‌కు చెందిన శాస్త్రవేత్తలు. తీవ్రమైన కొవిడ్ ఇన్ఫెక్షన్ సోకడం.. క్యాన్సర్ తీవ్రతను తగ్గించడానికి ఉపయోగపడుతుందని వీరు ఎలుకలపై చేసిన ప్రయోగాల్లో గుర్తించారు.

వివరాలు 2లో



### ప్రభుత్వ వైఫల్యాలను

## ప్రజలకు వివరిద్దాం..

### స్థానిక పోరు లో సత్తా చాటుదాం..

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**తెలుగు వెలుగు ప్రతినిధి**

భారత దేశ చరిత్రలోనే అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారిన వ్యక్తులను ప్రజలు క్షమించరని స్పష్టం చేశారు.

వివరాలు 2లో



## సంభాల్ హింస వెనుక బీజేపీ..

### ఎన్నికల రిగ్గింగ్‌పై దృష్టి మళ్లించేందుకే: అఖిలేష్ యాదవ్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో ఆదివారం జరిగిన హింస వెనుక బీజేపీ ఉందని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్ ఆరోపించారు.ఎన్నికల రిగ్గింగ్ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఈ హింసకు పాల్పడిందని విమర్శించారు. మొఘల్ కాలం నాటి జామా మసీదు సర్వేను స్థానికులు అడ్డుకున్నారు. పోలీసులతో ఘర్షణ నేపథ్యంలో హింస చెలరేగింది. ముగ్గురు వ్యక్తులు మరణించగా, పోలీసులతో సహా 30 మందికిపైగా గాయపడ్డారు.

వివరాలు 2లో



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# మినీ అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి..

మొదటి పేజీ తరువాయి

జనవరి నెల నుంచి మినీ అంగన్వాడీ టీచర్లకు ప్రధాన అంగన్వాడీ టీచర్లతో సమానంగా రూ.13,650 వేతనాలు చెల్లించడం ప్రారంభించినప్పటికీ, మార్చి నెల నుంచి మళ్లీ పాత వేతనం రూ.7,800 మాత్రమే అందించడంలో అసమతుల్యత నెలకొందన్నారు. దీనివల్ల మినీ అంగన్వాడీ టీచర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.మినీ అంగన్వాడీ టీచర్లు ప్రధాన అంగన్వాడీ టీచర్లతో పోలిస్తే ఎక్కువ పనులు చేయాల్సి వస్తోందని, ఒక్కరే టీచర్‌గా ఉండి ఆహార పంపిణీ, పిల్లల సంరక్షణ, విద్యా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, బీఎల్‌వో డ్యూటీలు, సర్వేలు, పల్స్ పోలియో వంటి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని చెప్పారు.. ఇంతైనప్పటికీ, హెల్పర్ పోస్టులు ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయని, ఇది వారి పనిభారం మరింత పెంచిందని తెలిపారు.కేంద్రాలకు సంబంధించిన బకాయిలు కూడా సమస్యలలో కీలకమని సంఘ ప్రతినిధులు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల కిరాయిలు, కూరగాయల బిల్లులు, ఇతర ఖర్చులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని.. ఈ ఆర్థిక సమస్యలు టీచర్ల జీవనశైలిని ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, మినీ అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారికి కేటీఆర్ హామీ ఇచ్చారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాలను ప్రస్తావించి తగిన చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. మినీ అంగన్వాడీల అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి చేయడంతో పాటు వేతనాలు సమానంగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# కూలిపోయిన కాళేశ్వరం నుంచి హైదరాబాద్‌కు నీళ్లు ఎలా ఇస్తావ్..

## సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

తెలుగు వెలుగు ప్రతినిధి

ఒకవైపు కాళేశ్వరం నీళ్లతో మూసీ పునరుజ్జీవం చేస్తామని చెబుతున్నారని.. మళ్లీ ఇవే నీళ్లను హైదరాబాద్ తాగునీటి వసతి కోసం ఉపయోగిస్తామని ప్రకటిస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఇందులో ఏది నిజం అని ప్రశ్నించారు. మీరు చెబుతున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోవడం నిజమా? దాని ద్వారా అందిన ప్రతిఫలం నిజమా? అని నిలదీశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఆదివారం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల ఘనతను మెచ్చుకొని మెడలో వేసుకోకపోయినా పర్వాలేదు, కానీ అసలు ఏ ఘనత లేదని చెప్పుకోవడమే దుర్మార్గమని మండిపడ్డారు. సగం తెలంగాణకు మంచి నీరులో ఇచ్చేది కాళేశ్వరం ప్రాజెక్టు అని స్పష్టం చేశారు. రేవంత్ అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని చెబుతున్న రేవంత్ రెడ్డి.. కొండ పోచమ్మ, మల్లన్న సాగర్‌ల నుంచి హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల నీటిని మిషన్ భగీరథ ద్వారా ఇవ్వాలని ఎలా ప్రణాళికలు చేస్తున్నారని ప్రశ్నించారు. దీన్నిబట్టే ప్రాజెక్టులు విఫలమయ్యాయన్న కాంగ్రెస్ నేతల మాటలు అబద్ధమని తేలిపోయాయని అన్నారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టు లేదని, అది కుప్పకూలిందని, లక్ష కోట్ల అవినీతి అని అబద్ధపు ప్రచారం చేసి మీరు సాధించింది ఏంటంటే.. కుప్పకూలిన కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను మీ మంత్రిగారు మల్లన్న సాగర్ నుంచి, రంగనాయక సాగర్ నుంచి పంట పొలాలకు విడుదల చేశారని తెలిపారు.తెలంగాణలో 1.61 కోట్ల మెట్రిక్ టన్నుల పంట పడితే అది తమ గొప్పతనం అని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తే, మేము 141 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచామని.. రాష్ట్రాన్ని ధాన్యాగారం చేశామని తెలిపారు. 50 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ, 16 ఏళ్లు తెలుగుదేశం పార్టీ పాలనలో ఎందుకని కేవలం 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే తెలంగాణలో పండిందని ప్రశ్నించారు. ఏ కష్టం చేయకుండా విత్తనం వేయకుండానే అది వృక్షమై ఫలాలను అందించిందా అని నిలదీశారు. తెలంగాణ రికార్డు స్థాయిలో కోటి 60 లక్షల ధాన్యం పండిందని, ఇది కాళేశ్వరం గొప్పతనం కాదని, కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఇది ముమ్మాటికీ కేసీఆర్ గొప్పతనం అని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ గారు అనేక కార్యక్రమాలు చేపట్టారని హరీశ్‌రావు తెలిపారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, వ్యవసాయ పనిముట్లు అందించడం, 24 గంటల నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడం, చెరువులను రిజర్వాయర్లతో అనుసంధానం చేయడం, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీయడం వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. ఇలా అనేక కార్యక్రమాలు చేయడం ద్వారా వ్యవసాయాన్ని పండుగగా మార్చారని పేర్కొన్నారు. అందుకనే ఈ రోజు తెలంగాణ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ఎదిగిందని చెప్పారు. ఇది ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా, దేశం గుర్తించిన నిజమని స్పష్టం చేశారు. భూమికి బరువయ్యే పంటను పండించామని.. మద్దతు ధర ఇచ్చి పండిన ప్రతి గింజలు కొనుగోలు చేశామని స్పష్టం చేశారు..ప్రాజెక్టుల కింద తూములు పెట్టని చరిత్ర కాంగ్రెస్‌ది అని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేసింది ఏమున్నదని ప్రశ్నించారు. రైతు బంధు ఎగ్గొట్టారని.. రుణమాఫీ ఎగొట్టారని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. మహబూబ్ నగర్‌లో రైతు వారోత్సవాలు జరపడంపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ లో వడ్లు కొనే పరిస్థితి లేదని అన్నారు. రూ.7500 మద్దతు ధర ఉంటే పత్తి రైతులకు రూ.6500 మాత్రమే లభించిందని అన్నారు. రూ.1600, 1700కే వరి ధాన్యం అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు.



# మసీదు సర్వే నేపథ్యంలో హింస..

## ముగ్గురు మృతి, 30 మందికిపైగా గాయాలు

తెలుగు వెలుగు ప్రతినిధి

మసీదు సర్వేను స్థానికులు అడ్డుకున్నారు. పోలీసులతో ఘర్షణ సందర్భంగా రాళ్లు రువ్వారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు. దీంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఈ హింసలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పోలీసులతో సహా 30 మందికిపైగా గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మొఘల్ కాలం నాటి జామా మసీదుపై ఒక వ్యక్తి స్థానిక కోర్టును ఆశ్రయించాడు. హిందూ ఆలయాన్ని కూల్చి అక్కడ మసీదు నిర్మించినట్లు ఆరోపించాడు. దీంతో సర్వే చేయాలని కోర్టు ఆదేశించింది. మంగళవారం తొలిసారి సర్వే జరుపడడంతో ఉద్రికత్తలకు దారితీసింది.కాగా, ఆదివారం ఉదయం 7 గంటలకు అడ్వకేట్ కమిషనర్ నేతృత్వంలోని సర్వే బృందం ఆ మసీదు వద్దకు చేరుకున్నది. పోలీసులు కూడా భారీగా మోహరించారు. అయితే సుమారు వెయ్యి మందికిపైగా స్థానికులు సర్వే బృందాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులతో ఘర్షణ జరిగింది. స్థానికులు రాళ్లు రువ్వడంతోపాటు పలు వాహనాలను తగులబెట్టారు.మరోవైపు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించారు. టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించడంతోపాటు లాఠీ ఛార్జ్ చేశారు. ఈ హింసలో నయీమ్, బిలాల్, నౌమాన్ అనే ముగ్గురు వ్యక్తులు మరణించారు. సుమారు 20 మందికిపైగా పోలీసులతో సహా 30 మందికిపైగా గాయపడ్డారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొనడంతో భారీగా పోలీసులను మోహరించారు.



# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిద్దాం..

మొదటి పేజీ తరువాయి

ఆదివారం బంజారాహిల్స్ లోని తన నివాసంలో జగిత్యాల నియోజకవర్గ నాయకులతో ఆమె సమావేశమయ్యారు. సోమవారం ఉదయం 11 గంటలకు కులగణన కమిషన్‌కు నివేదిక అందజేయనున్నారు. ఈ నేపథ్యంలో, బీసీ సంఘాల నాయకులతోనూ ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు.జగిత్యాలతో ఆత్మీయ అనుబంధం జగిత్యాలకు, నాకు ఆత్మయ అనుబంధం ఉందని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. 2014 లో నిజామాబాద్ ఎంపీగా తాను గెలిచినా, జగిత్యాల ఎమ్మెల్యేగా సంజయ్ కుమార్ ఓడిపోయారని, కానీ పార్టీలకతీతంగా, వచ్చిన తెలంగాణను అభివృద్ధి చేసుకువాలని, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నా, అభివృద్ధిలో జగిత్యాల వెనకబడొద్దనే ఆదేశాలను కేసీఆర్ ఇచ్చారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు.తెలంగాణ ఏర్పడగానే చిన్న జిల్లాలు ఏర్పాటు చేసుకోవాలి. చిన్న జిల్లాల ద్వారానే ఎక్కువ అభివృద్ధి జరుగుతుంది, గ్రామాల్లో ఉన్న ప్రతి పేద వ్యక్తికి కూడా తెలంగాణ సాధించిన ఫలితం అందుతుందని కేసీఆర్ తెలంగాణ ఉద్యమం రోజుల్లోనే చెప్పేవారు. తెలంగాణ ఏర్పడిన తరువాత కేసీఆర్, జగిత్యాల జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు, హైదరాబాద్ తరువాత ఎక్కువ సంఖ్యలో, 4,500 డబుల్ బెడ్ రూం ఇండ్లు జగిత్యాలకే కేటాయించి ప్రత్యేక శ్రద్ధ చూపెట్టారు%-% అని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

**నాయకులు పార్టీ మారినా.. పార్టీతోనే కార్యకర్తలు**

ప్రస్తుతం పార్టీ మారిన ఎమ్మెల్యే సంజయ్, అప్పుడు ఎమ్మెల్యే కాకపోయినా, పార్టీ ప్రతి కార్యక్రమంలో వేదిక పైకి తీసుకొచ్చి, కాబోయే ఎమ్మెల్యే అంటూ ఐదేండ్ల పాటు ప్రతి గ్రామంలో చెప్పామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఓడిపోయినా వదిలేయకుండా గౌరవంగా చూసుకుంటామనే సందేశం ఇచ్చిన సభ్యత గల పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆనాడు జగిత్యాల ఎమ్మెల్యేగా ఉన్న జీవన్ రెడ్డి ఎన్ని ఆకృత్యాలు, ఆఘాయిత్యాలు చేసినా, బీఆర్ఎస్ కార్యకర్తలంతా ముందుండి కొట్లాడారు కాబట్టే, జగిత్యాలలో గులాబీ జెండా ఎగిరిందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. నాయకులు పార్టీలు మారినా, కార్యకర్తలు పార్టీలోనే ఉంటారని చెప్పడానికి మంచి ఉదాహరణ జగిత్యాల నియోజకవర్గం అని ఆమె పేర్కొన్నారు.

**క్షమింపార్టీ మారిన వ్యక్తులను ప్రజలు**

ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీకి మారిపోయినప్పుడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళ్తే అర్థముండేదని, కానీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా గోడ మీద పిల్లిలాగ ఉండటం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడం లాంటిదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. అలాంటి వ్యక్తులను ప్రజలు క్షమించరని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేసారు. ఎమ్మెల్యే పదవిని అడ్డు పెట్టుకోవడం పిరికితనమని, అలాంటి నాయకులు బీఆర్ఎస్ కు అవసరం లేదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేసారు. గులాబీ జెండా అంటేనే గుండె ధైర్యం, గులాబీ జెండా అంటేనే ఉద్యమ పిడికిలి అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. పిరికివాళ్లు, పదవుల వ్యామోహం ఉన్న వాళ్లు బీఆర్ఎస్ పార్టీకి అవసరం లేదన్నారు.

**స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, పార్టీ నుండి కార్యకర్తలకు, స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్సీ కవిత భరోసానిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఎమ్మెల్యే పార్టీ మారారనే అంశంతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించలేకపోతోందని, వాళ్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంకా ప్రారంభించలేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు ఎమ్మెల్సీ కవిత.

**సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం**

ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూప్ లు, సోషల్ మీడియా సిద్ధం చేసుకోవాలని, కేసీఆర్ హయంలో ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. కరెంటు కోతలు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా ఎలా మోసం చేసారనే అంశాలను ఇప్పటినుండే చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలను తీసుకొని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జగిత్యాలలో మెజారిటీ సీట్లు గెలిచేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్సీ కవిత పార్టీ నేతలకు సూచించారు.

కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు మాట్లాడుతూ.. %-%నీ కోసం తపించిన బిడ్డ కష్టాల్లో ఉండి, జైల్లో ఉన్నప్పుడు పార్టీ మారిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్,రాజకీయాలకు మచ్చ తెచ్చారు%-% అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జెడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ తదితరులు పాల్గొన్నారు

**బీసీ నాయకులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం**

బీసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి, బీసీ కుల సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. రేపు ఉదయం 11 గంటలకు కులగణన కమిషన్‌కు ఎమ్మెల్సీ కవిత నివేదిక అందజేస్తారు. ఈ సమావేశంలో జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, బీసీ నేతలు గట్టు రాంచందర్ రావు, బొల్లా శివ శంకర్ , ఆలకుంట హరి, ఉపేందర్, మఠం భిక్షపతి, రాజారాం యాదవ్, దావ సురేష్ పాల్గొన్నారు.

# శాసనసభా పక్ష నేతగా హేమంత్ సోరెన్..

మొదటి పేజీ తరువాయి

కూటమి తరపున ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించామన్నారు. రాజీనామాను గవర్నర్‌కు సమర్పించానన్నారు.గవర్నర్ తనకు తాత్కాలిక సీఎంగా బాధ్యతలు అప్పగించారన్నారు. అంతకు ముందు ఇండియా కూటమి నేతల సమావేశం జరిగింది. సమావేశంలో ఆయనను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు మద్దతు ప్రకటించారన్నారు. హేమంత్ సోరెన్‌ను జార?ండ్ శాసనసభా పక్ష నేతగా ఎన్నుకున్నారని కాంగ్రెస్ నాయకుడు సుబోధ్‌కాంత్ సహాయ్ తెలిపారు. ఆయన 28న సీఎంగా ప్రమాణం చేసే అవకాశం ఉన్నది. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో హేమంత్ సోరెన్ నేతృత్వంలోని కూటమి మూడింట రెండొంతుల మెజారిటీ సాధించింది. 81 స్థానాలకు జరిగిన ఈ ఎన్నికల్లో కూటమి 56 స్థానాలు గెలిచింది. ప్రతిపక్ష బీజేపీకి కేవలం 24 సీట్లే దక్కాయి.

# క్యాన్సర్ పనిపడుతున్న కోవిడ్!

మొదటి పేజీ తరువాయి

ఇందుకు సంబంధించిన వివరాలు 'జర్నల్ ఆఫ్ క్లినికల్ ఇన్వెస్టిగేషన్'లో ప్రచురితమయ్యాయి.ఈ పరిశోధన ప్రకారం.. శరీరంలో మైనోసైట్లు అనే రకమైన తెల్ల రక్త కణాలు ఉంటాయి. ఇన్ఫెక్షన్లు, వైరస్‌ల నుంచి శరీరానికి రక్షణ కల్పించడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అయితే, క్యాన్సర్ బాధితుల్లో మాత్రం కొన్నిసార్లు క్యాన్సర్ కణాలు ఈ మోనోసైట్లను హైజాక్ చేసి క్యాన్సర్ అనుకూల కణాలుగా మార్చేస్తాయి. దీంతో ఇవి శరీర రోగనిరోధక వ్యవస్థ నుంచి క్యాన్సర్‌కు రక్షణ కల్పించేలా మారిపోతాయి.

**క్యాన్సర్‌పై పోరాడే మోనోసైట్ల ఉత్పత్తి**

తీవ్రమైన కొవిడ్ ఇన్ఫెక్షన్ సోకినప్పుడు శరీరంలో ప్రత్యేక రకమైన మోనోసైట్లు ఉత్పత్తి అవుతున్నాయి. ఇవి క్యాన్సర్ వ్యతిరేక గుణాలను తిరిగి పొందుతున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు.

# సంభాల్ హింస వెనుక బీజేపీ..

మొదటి పేజీ తరువాయి

దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొనడంతో భారీగా పోలీసులను మోహరించారు.కాగా, సంభాల్‌లో జరిగిన హింసపై అఖిలేష్ యాదవ్ స్పందించారు. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని ప్రభుత్వం హింసను ప్రేరేపించిందని ఆరోపించారు. ఉప ఎన్నికల సమయంలో జరిగిన ఎన్నికల అక్రమాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నమని విమర్శించారు.మరోవైపు మసీదును ఇప్పటికే సర్వే చేయగా మళ్లీ ఎందుకు సర్వే చేస్తున్నారని అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. భావోద్వేగాలను ప్రేరేపించే ఉదయం సమయంలో ఎందుకు చేశారని నిలదీశారు. ఎన్నికల అక్రమాలపై చర్చలను అణచివేయడానికి ముందస్తు ప్లాన్‌లో భాగంగా ఈ హింస జరిగిందని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ పరిశీలనను నివారించడానికి ఇది ఒక పక్కా వ్యూహమని మండిపడ్డారు.

# నిర్భయంగా అబద్ధాలు మాట్లాడే సీఎం రేవంత్‌కు డబుల్ పీహెచ్‌డీ ఇవ్వాలి..

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ నుంచి సీఎం, మంత్రులు వెళ్లి ప్రచారం చేశారని చెప్పారు. కానీ వీరిని చూడగానే తెలంగాణలో చేసిన మోసాన్ని గుర్తించారని.. అందుకే తగిన బుద్ధి చెప్పారని అన్నారు.నూటొక్క దేవుళ్ల మీద ఒట్లు పెట్టి సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు 2500, ఫించన్, భరోసా బోనస్, తులం బంగారం ఇవ్వలేదని అన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పారు. రేవంత్, కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. ఓటమి తర్వాత అయినా బుద్ధి తెచ్చుకొని, వంద రోజుల్లో చేస్తామన్న హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని విమర్శించారు.దళిత బంధు పథకాన్ని హుజూరాబాద్‌లో కేసీఆర్ ప్రారంభించారని కేసీఆర్ గుర్తుచేశారు. 18,500 కుటుంబాలకు కేసీఆర్ దళిత బంధు ఇచ్చారని తెలిపారు. రెండో విడత డబ్బులు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద అరాచకానికి పాల్పడ్డారని తెలిపారు. కొత్త పథకాలు దేవుడెరుగు. మేము ఇచ్చినవి ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా ఉండి దళితులకు ఏదైనా మేలు చేశారా అని భట్టి విక్రమార్కను ప్రశ్నించారు.ఇప్పటికే విడుదలైన దళిత బంధు పథకం డబ్బులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.కొడంగల్‌లో ఏర్పాటు చేసేది ఫార్మా సిటీ కాదు.. ఇండస్ట్రియల్ కారిడార్ అని సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చడంపై హరీశ్‌రావు మండిపడ్డారు. అబద్ధాలు చెప్పడానికి సిగ్గుండాలని అన్నారు. జూలై 19వ తేదీన ఇచ్చిన గెజిట్‌లో ఫార్మా సిటీ అని పేర్కొన్నారని తెలిపారు. ఆ గెజిట్‌ను వాపసు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముందు ప్రజల దగ్గరకు వెళ్లి మాట్లాడాలని.. సమస్య పరిష్కరించాలని సూచించారు. పచ్చటి పొలాలను తొండలు పెట్టని జాగ అంటున్నారని మండిపడ్డారు. అబద్ధాలు మాట్లాడటంలో రేవంత్ రెడ్డికి డాక్టరేట్ ఇవ్వాలని అన్నారు.మహారాష్ట్ర ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రచారం చేసిన దగ్గర కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణలో మోసం చేసింది చాలదని.. మా వద్దకు వచ్చారని మహారాష్ట్ర ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. మాటలు, మూటలు కట్టుడు బంద్ చేసి, గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు లెక్క పాత బకాయిలు కలుపుకొని ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు, కేసులను హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. వెంటనే దళిత బంధు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిగురించి దళితుల పక్షాన అసెంబ్లీలో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# ఐపీఎల్ వేలంలో రికార్డు ధర పలికిన రిషబ్ పంత్..

మొదటి పేజీ తరువాయి

పంత్ కంటే ముందు శ్రేయాస్ అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ టీమ్ రూ.26.75 కోట్లకు దక్కించుకుంది.యాస్ అయ్యర్ కోసం పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు పోటీపడ్డాయి. వేలం రూ.7.5 కోట్లు దాటిన తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ పోటీలోకి వచ్చింది. రెండు జట్లు ధర పెంచుకుంటూ పోయాయి. దాంతో ఐపీఎల్ వేలంలో రూ.20 కోట్ల మార్క్ దాటిన తొలి భారత ప్లేయర్‌గా శ్రేయాస్ అయ్యర్ రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్ 2024లో మిచెల్ స్టార్క్ రూ.24.75 కోట్లు ధర పలికి అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డు క్రియేట్ చేశాడు.ఇప్పుడు ఆ రికార్డును శ్రేయాస్ అయ్యర్ బద్దలు కొట్టాడు. ఐపీఎల్‌లో రూ.25 కోట్ల మార్కు దాటిన మొదటి ఆటగాడిగా కూడా అయ్యర్ రికార్డు నెలకొల్పాడు. చివరికి పంజాబ్ కింగ్స్ జట్టు శ్రేయాస్ అయ్యర్‌ను రూ.26.75 కోట్లకు దక్కించుకుంది. దాంతో స్టార్క్ రికార్డు బద్ధలైంది. ఆ తర్వాత కాసేపటికే శ్రేయాస్ అయ్యర్ రికార్డును రిషబ్ పంత్ బద్ధలు కొట్టాడు. కాగా, ఈసారి వేలంలో మిచెల్ స్టార్క్ ధర ఘోరంగా పడిపోయింది. గత ఐపీఎల్‌లో రూ.24.75 కోట్ల ధర పలికిన స్టార్క్ ఈసారి 11.75 కోట్లకు అమ్ముడు పోయాడు.

# సోషల్ మీడియాతో న్యాయమూర్తులను ప్రభావితం చేస్తున్నారు..!

మొదటి పేజీ తరువాయి

కోర్టుల్లో నిర్ణయం తీసుకునే ప్రక్రియ చాలా తీవ్రమైందని.. దీన్ని అర్థం చేసుకునే ఓపిక, సహనం ఎవరికీ లేదన్నారు.ఇది చాలా చిన్న విషయం అయినా.. భారత న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న చాలా తీవ్రమైన సమస్య అని జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. సోషల్ మీడియా ట్రోల్స్ న్యాయమూర్తులపై ప్రభావం చూపుతుందా? అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. న్యాయస్థానాల్లో తీసుకుంటున్న నిర్ణయాలను మార్చేందుకు ప్రత్యేక వర్గాలు ప్రయత్నిస్తున్నాయని.. ఈ క్రమంలో న్యాయమూర్తులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో చట్టాల చెల్లుబాటును నిర్ణయించే అధికారం రాజ్యాంగ న్యాయస్థానాలకు అప్పగించినట్లు గుర్తు చేశారు. అధికార విభజన చట్టాన్ని రూపొందించే పనిని శాసనసభ చేస్తుందని, చట్టాన్ని అమలు చేయడం కార్యనిర్వాహక వర్గం ద్వారా జరుగుతుందన్నారు. న్యాయవ్యవస్థ చట్టాన్ని అర్థం చేసుకుని వివాదాలను పరిష్కరిస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం జోక్యం చేసుకోవాల్సిన బాధ్యత న్యాయస్థానాలకు ఉందన్నారు.విధాన రూపకల్పన అనేది శాసనసభ పని, కానీ దాని చెల్లుబాటును నిర్ణయించడం న్యాయస్థానాల పని, బాధ్యత అన్నారు. అదే సమయంలో కొలీజియం వ్యవస్థను సమర్థించారు. దీనిపై అపోహలు ఉన్నాయని.. వాటిని తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయమూర్తుల నియామకంలో కొలీజియం ప్రత్యేక పాత్ర పోషిస్తుందదన్నారు. న్యాయమూర్తుల రాజకీయరంగ ప్రవేశంపై ప్రశ్నించగా.. రాజ్యాంగం, చట్టంలో ఎలాంటి నిషేధం లేదన్నారు. పదవీ విరమణ తర్వాత సమాజం జడ్జిగానే చూస్తుందని.. ఇతర పౌరులకు అనుకూలమైన విషయాలు పదవీ విరమణ చేసిన తర్వాత కూడా న్యాయమూర్తులకు సరిగా ఉండవన్నారు. పదవీ విరమణ తీసుకునే నిర్ణయాలు న్యాయమూర్తిగా ఆయన పనిని అంచనా వేసే వారిపై ప్రభావం చూపుతాయో లేదో అనేది ప్రధానంగా ప్రతి న్యాయమూర్తి నిర్ణయించుకోవాలన్నారు.

## అదానీ లంచాల వ్యవహారంపె

# పార్లమెంట్‌లో చర్చించాలి..

మొదటి పేజీ తరువాయి

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, శివసేన, బీజేడీ తదితర పార్టీల నేతలు సమావేశానికి హాజరయ్యారు..శీతాకాల సమావేశాలు సోమవారం నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. వక్ఫ్ సవరణ బిల్లు, మణిపూర్ హింసాకాండపై చర్చకు డిమాండ్ చేసే అవకాశం ఉన్నది. ఇప్పటికే పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికా ఆరోపణలపై ప్రతిపక్షాలు కేంద్రంపై విరుచుకుపడుతున్నాయి. గౌతమ్ అదానీ కేసుపై పార్లమెంట్ సంయుక్త కమిటీ తో విచారణ జరిపించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సమావేశానంతరం కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ మాట్లాడుతూ అదానీ లంచాల కుంభకోణంపై సమావేశంలో చర్చకు అనుమతించాలని తమ పార్టీ ప్రభుత్వాన్ని కోరిందన్నారు.వక్ఫ్ సవరణ బిల్లుపై చర్చించేందుకు ఏర్పాటైన జేపీసీ శీతాకాల సమావేశాల మొదటి వారం చివరిలో తన నివేదికను సమర్పించే అవకాశం ఉన్నది. జేపీసీలో చేరిన విపక్ష ఎంపీలు నివేదిక సమర్పించేందుకు మరింత సమయం కావాలని డిమాండ్ చేస్తున్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 26న సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమంపై కూడా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం పంజాబ్ కోర్టుల సవరణ బిల్లు, మర్చంట్ షిప్పింగ్ బిల్లు, కోస్టల్ షిప్పింగ్ బిల్లు, ఇండియన్ పోర్ట్స్ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉన్నది. సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిరణ్ రిజుజు మాట్లాడుతూ సమావేశానికి 30 రాజకీయ పార్టీలకు చెందిన 42 మంది నేతలు హాజరయ్యారన్నారు. కొన్ని అంశాలపై నేతలు చర్చించాలన్నారు. కానీ, లోక్‌సభ, రాజ్యసభలో మంచి చర్చ జరగాలని కోరుకుంటున్నామన్నారు. ఏ అంశంపైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## తొమ్మిది రోజులపాటు

# ప్రజా పాలన విజయోత్సవాలు..!!

**వచ్చే నెల ఒకటి నుంచి తొమ్మిదో తేదీ వరకు నిర్వహణ: సీఎం రేవంత్ రెడ్డి**

**4న పెద్దపల్లి సభలోగ్రూప్4కు ఎంపికైనోళ్లకు జాయినింగ్ ఆర్డర్స్**

**లక్ష మంది తల్లుల సమక్షంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ**

**విజయోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష**



**తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్ : రాష్ట్రంలో 9 రోజులపాటు ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించనున్నట్టు సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రమంతటా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. 4న పెద్దపల్లి సభ వేదికగా గ్రూప్ -4 తో పాటు వివిధ జాబులకు ఎంపికైన 9 వేల మందికి నియామక పత్రాలు అందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. శనివారం సీఎం రేవంత్రెడ్డి సెక్రటేరియెట్ లో ప్రజాపాలనవిజయోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. మంత్రులు శ్రీధర్బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్ పాల్గొన్నారు. తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలతోపాటు భవిష్యత్తు ప్రణాళికను ప్రజలకు వివరించాలని రేవంత్ తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలన్ని వారంలో జరిగేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. శాఖలవారీగా రోజుకో మంత్రి తొలి ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాల ప్రగతి నివేదికను మీడియా ద్వారా ప్రజలకు వివరించాలని సూచించారు.

**రాష్ట్రమంతటా పండుగ వాతావరణం**

సెక్రటేరియట్ పరిసరాలు, ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతమంతా తెలంగాణ వైభవం వెల్లివిరిసేలా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.తెలంగాణ సంస్కృతి, కళారూపాలు ఉట్టి పడేలా డ్రోన్ షో నిర్వహించాలని సూచించారు. రాష్ట్రమంతటా అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, కాలేజీల్లోనూ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉత్సవ వాతావరణం ఉట్టిపడాలని పేర్కొన్నారు.

**తెలంగాణ తల్లి విగ్రహ పనుల పరిశీలన**

రివ్యూ తర్వాత సెక్రటేరియెట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులను సీఎం పరిశీలించారు.వచ్చే నెల 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. ఆ రోజు సాయంత్రం జరిగే ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, విద్యావంతులు, వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వారందరినీ ఆహ్వానించాలని అధికారులకు సీఎం సూచించారు. నియోజకవర్గానికో వెయ్యి మంది చొప్పున మహిళా శక్తి ప్రతినిధులను ఆహ్వానించి, లక్ష మంది తెలంగాణ తల్లుల సమక్షంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# మహారాష్ట్ర సీఎం కౌన్ ?

**తెలుగు వెలుగు ప్రతినిధి**

మహారాష్ట్రకు కాబోయే సీఎం ఎవరు? మహాయుతి అనూహ్య విజయం దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో ఇప్పటికే 210 స్థానాల్లో బీజేపీ కూటమి ఆధిక్యం సాధించింది. బీజేపీ సింగిల్ గా 100 స్థానాలు గెలుపు దిశగా దూసుకుపోతోంది. మూడు పార్టీ మహాయుతి కూటమి నుంచి ఇప్పుడు కాబోయే ముఖ్యమంత్రి ఎవరనే చర్చ షురూ అయ్యింది. అయితే బీజేపీ అధిక స్థానాలు గెలవడంతో ఆ పార్టీకే ముఖ్యమంత్రి పదవి దక్కుతుందన్న వార్తలు వస్తున్నాయి. దీంతో బీజేపీ నుంచి ముఖ్యమంత్రి అభ్య ర్థి ఖాయమనే సంకేతాలు వస్తున్నాయి. మరి మహా రాష్ట్ర ముఖ్యమంత్రిగా మోదీ చాయిస్ పైన క్లారిటీ వస్తోంది.ఇక మహా ఎగ్జిట్ పోల్స్ నిజమే అయ్యాయి. మహాయుతి కూటమి ఏకపక్షంగా అధికారంపై అడుగులు వేస్తోంది. బీజేపీ నాయకత్వంలోని మహాయుతి అధికారం పీఠం చేజిక్కించుకునేం దుకు చేరువైంది.మహాయుతిలో బీజేపీ అధిక స్థానాలు కైవసం చేసుకుంది. బీజేపీతో పాటుగా కూటమిలో ప్రధాన భాగస్వాములుగా ఉన్న శివసేన నుంచి షిండే, ఎన్సీపి నుంచి అజిత్ పవార్ పార్టీలు అనూహ్య ఫలితాలను సాధించాయి.దీంతో మహాయుతి నుంచి ముఖ్యమంత్రి ఎవరనే చర్చ మొదలయ్యింది. ప్రస్తుత ముఖ్యమంత్రి షిండే తిరిగి ముఖ్యమంత్రిగా కొనసాగుతారని శివసేన నేతలు అంచనా వేస్తున్నారు.ఇప్పటికే ఆ పార్టీ నేతలు ఈ దిశగా కామెంట్స్ షురూ చేశారు. షిండే పాలన, మూడు పార్టీల సమన్వ యంతోనే ఈ స్థాయిలో భారీ విజయం సాధించా మని, చెబుతున్నారు.ఆ పార్టీ నేతలు. ఇక అజిత్ పవార్ పేరును ఆ పార్టీ నేతలు ప్రధానంగా ప్రస్తావనకు తీసుకువ స్తున్నారు.బారామతి నుంచి అజిత్ పవార్ భారీ మెజార్టీతో కొనసాగుతున్నారు. పవార్ రాకతోనే మహాయుతికి మంచి స్పందన కనిపిం చిందని ఇప్పటికే ఆ పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారు.కూటమిగా మూడు పార్టల సమన్వయం ఎన్సీపీ నుం చి,వ్యతిరేకించి బయటకు వస్తూనే ఆ పార్టీకి భారీ నష్టం చేసి మహాయుతికి మేలు చేశారని గుర్తు చేస్తున్నారు.గతంలోనే అజిత్ పవార్ కు ముఖ్యమంత్రి పదవిపైన ఆఫర్



వచ్చిందని చెబుతు న్నారు. కానీ బీజేపీ మాత్రం తాము కూటమిలో మెజార్టీ స్థానాలు సాధించడంతో తమకే ముఖ్యమంత్రి పీఠం దక్కుతుందని ధీమాగా ఉంది.

# ఇందిరమ్మ కమిటీలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్..!!

**పథకాల అమలు ప్రభుత్వ విచక్షణాధికారమని వెల్లడి**

**అందులో జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పిన హైకోర్టు**

**ప్రతీ అంశానికి గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదని స్పష్టీకరణ**

**అవినీతి జరిగితే కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్లకు సూచన**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్: గూడు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక కోసం నియమించిన ఇందిరమ్మ కమిటీలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విధాన నిర్ణయం ప్రకారం ప్రయోజనకరమైన పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి విచక్షణాధికారం ఉంటుందని చెప్పింది. అలాంటి అంశాల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని స్పష్టం చేసింది. ఇందిరమ్మ కమిటీలను సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేందర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది.

అయితే, ఏ ఉద్దేశం మేరకు పథకం ప్రారంభించారో.. దానికి విరుద్ధంగా అమలు జరిగితే కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్‌కు స్వేచ్ఛనిచ్చింది. ఇందిరమ్మ ఇంటి పథకం కింద తొలిదశలో 4,50,000 గృహాలను నిర్మించాలని, లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని సంకల్పించింది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటుచేస్తూ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి 2024, అక్టోబర్ 11న జీవో 33 జారీచేశారు. స్థానికులతో ఈ కమిటీలను కలెక్టర్ ఎంపిక చేస్తారు.

పంచాయతీల్లో సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి కమిటీ చైర్మన్‌గా ఇద్దరు స్వయం సహాయక సంఘాల మహిళలు, మరో ముగ్గురు (ఒక బీసీ, ఒక ఎస్సీ లేదా ఎస్టీ తప్పనిసరి) సభ్యులుగా ఉంటారు. మున్సిపల్ వార్డుల్లో కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఈ జీవోను సవాల్ చేస్తూ ఏలేటితోపాటు మరొకరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి తీర్పు ఇటీవల వెలువరించారు.

**పారదర్శకంగానే అమలు: ఏఏజీ**

పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 'ఎలాంటి అర్హతలు పేర్కొనకుండా సభ్యుల ఎంపిక చట్టవిరుద్ధం. ఇష్టం వచ్చిన వారిని, పార్టీలకు చెందిన కార్యకర్తలను సభ్యులుగా నియమించే ప్రమాదం ఉంటుంది. గ్రామ సభలు, వార్డు కమిటీల ప్రస్తావన లేకుండా ఇందిరమ్మ



ఇళ్ల పథకాన్ని అమలు చేయడం సరికాదు. ఈ కమిటీలను రద్దు చేయాలి'అని కోరారు.

ప్రభుత్వం తరఫున ఏఏజీ తేరా రజనీకాంత్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'రాష్ట్రంలో ఇళ్లు లేని వారి కోసం ఇందిరమ్మ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కమిటీలున్నా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేస్తారు. ఆవాస్ ప్లస్ 2024 యాప్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించాకే ఎంపిక జరుగుతుంది. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా పథకం అమలు ప్రక్రియ సాగుతోంది. ఈ పిటిషన్లను కొట్టివేయాలి'అని చెప్పారు.

**గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదు..**

'పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 6(8) ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభ అనుమతి తప్పనిసరి కాదు. ఈ కేసులో పంచాయతీలో కార్యదర్శి, మున్సిపల్ వార్డులో వార్డుస్థాయి అధికారి ప్రజాపాలన కింద వచ్చిన దరఖాస్తులపై సర్వే నిర్వహిస్తారు. యాప్‌లో కుటుంబంతోపాటు ఆదాయ వివరాలను నమోదు చేస్తారు. అర్హత ప్రమాణాల ప్రకారం లబ్ధిదారులను నిర్ధారిస్తారు.

పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి స్వేచ్ఛ, విచక్షణ ఉంటుంది. యాప్, కమిటీలు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ.. ఇలా పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. నచ్చిన వారిని కమిటీలు ఎంపిక చేసుకుంటాయని, పిటిషనర్లు భయపడటం అర్థంలేనిది'అని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

# 90 శాతం సర్వే పూర్తి.. కలెక్టర్లకు సీఎస్ కీలక ఆదేశాలు..!!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాల కంప్యూటరీకరణ ప్రక్రియను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ శాంతికుమారి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.పలు జిల్లాల్లో సర్వే పూర్తి కాగానే, మరి కొన్ని జిల్లాల్లో 90 శాతానికి పైగా సర్వే కొనసాగుతుండగానే, ఇదే సమయంలో డేటాను కంప్యూటరీకరణ చేయాలని సూచించారు. ఈ సర్వే డాటా నమోదులో డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని సీఎస్ ఆదేశించారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వేలో మొత్తం 1,16,93,698 నివాసాలు గుర్తించగా, శనివారం వరకు 1,05,03,257 నివాసాలలో సర్వే పూర్తి చేసింది. 89.8 శాతం సాధించిందని, 2,61,384 నివాసాలకు సంబంధించిన సర్వే వివరాలు కంప్యూటరీకరణ చేసినట్టు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 25,05,517 నివాసాలు సర్వే చేయాల్సి ఉండగా నేటి వరకు 17,47,056 నివాసాలు సర్వే పూర్తిచేసి 70 శాతానికి చేరుకుందని తెలిపారు.

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన సూపర్ వైజర్ సస్పెండ్**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారాలు తార్నాక రోడ్లపై దర్శనమిచ్చాయంటూ నిన్న సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకున్నట్టు మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరు గౌతం పొత్రు బీసీ కమిషన్ చైర్మన్‌కు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు. విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే బీసీ కమిషన్ చైర్మన్ సంబంధిత కలెక్టరును వివరణ కోరగా, మేడ్చల్ కలెక్టర్ జరిగిన సంఘటనను వివరించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డు నంబర్ 27కు సంబంధించిన సర్వే ఫారాలను సూపర్ వైజర్ తన వాహనంలో తీసుకుని వెళ్తుండగా కిందపడిపోయినట్టు గుర్తించారు. వీటిని గమనించిన జలమండలి సిబ్బంది వెంటనే సంబంధిత అధికారులకు సమాచారమివ్వగా ఆ ఫారములను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సూపర్ వైజర్‌ను సస్పెండ్ చేస్తూ చర్యలు తీసుకున్నట్టు కలెక్టరు తన నివేదికలో పేర్కొన్నారు.




# తలసరి ఆదాయంలో తెలంగాణ కింగ్.. రంగారెడ్డి జిల్లా టాప్..!!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

దేశంలో తలసరి ఆదాయం అధికంగా ఉన్న జిల్లాల జాబితాలో తెలంగాణ సత్తా చాటింది. తలసరిలో తెలంగాణ సిరికి సరిలేరని రుజువు చేసింది. ఇందులో తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా దేశంలోనే తొలి స్థానం దక్కించుకుంది.జాతీయ సఘటులో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న 25 సంపన్న జిల్లాల జాబితాను కేంద్రం విడుదల చేసింది. ఇందులో తొట్టతొలి స్థానంలో దేశంలోనే అత్యధిక తసలరి ఆదాయం ఉన్న జిల్లాగా రంగారెడ్డి జిల్లా చోటు సాధించి అగ్రస్థానంలో బెర్తు ఖాయం చేసుకుంది. రూ. 11,46,000 తలసరి ఆదాయంతో ప్రజల జీవన ప్రమాణ స్థాయిలను ప్రతిబింబింపజేసింది.ఆ తర్వాత వరుసగా రూ.905000 తో హర్యానాలోని గుర్గావ్, కర్నాటకలోని బెంగళూరు రూ. 893000లతో తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. యూపీలోని గౌతమ బుద్ధనగర్ జిల్లా రూ.848000 తలసరి ఆదా యంతో 4వ స్థానంలో, హిమాచల్ ప్రదేశ్లోని సోలన్ జిల్లా 5వ స్థానంలో గోవా 6వ స్థానంలో, 4 జిల్లాలతో కూడిన సిక్కిం 7వ స్థానంలో, కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లా 8వ స్థానంలో, దేశ వాణిజ్య రాజధాని ముంబయి 9వ స్థానంలో నిల్చాయి. అహ్మదాబాద్ 10వ స్థానంలో, గాంధీనగర్ 11వ స్థానంలో, కర్ణాటకలోని ఉడిపి జిల్లా 12వ స్థానంలో నిల్చాయి. హైదరాబాద్ 18వ స్థానంలో నిలువగా, ఢిల్లీ 25వ స్థానాకికి పరిమితమైంది. దేశ జాతీయ సగటు తలసరి ఆదాయం రూ. 225000గా నమోదైంది.



# చలి గుప్పెట్లో తెలంగాణ గజగజ..!!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణలో గత కొన్ని రోజులుగా చలి తీవ్రత బాగా పెరిగింది. రోజంతా చలి గాలులు వీస్తున్నాయి. ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. రాష్ట్రంలోనే అత్యల్పంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ కు పడిపోయాయి.సంగారెడ్డి జిల్లా కోహిర్ లో కనిష్టంగా పది డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైతే, అసీఫాబాద్ జిల్లా సిర్పూర్లో 9.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇక ఏజెన్సీ ప్రాంతాలలో చలి తీవ్రత అధికంగా ఉంది. గ్రేటర్ హైదరాబాద్ లో సైతం కోల్డ్ వేవ్ కొనసాగుతున్నది. గ్రేటర్ ప్రజలు చలిపులి పంజా దెబ్బకు గజగజలాడుతున్నారు.మొత్తం మీద తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత అధికంగా ఉంది. దీంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. జ్వరం, జలుబు, దగ్గుతో బాధపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. వాతావరణ శాఖ సమాచారం మేరకు మరో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటమే కాకుండా ఉష్ణోగ్రతలు మరింత పతనమయ్యే అవకాశాలున్నాయి



# ఢిల్లీలో డాక్టర్ రేట్ అందుకున్న

## దైవజ్ఞ శ్రీనివాస్ మూర్తి

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

ఢిల్లీలో డాక్టర్ రేట్ అందుకున్న సందర్భంగా సన్మాన కార్యక్రమంలో దైవజ్ఞ శ్రీనివాస్ మూర్తిగారు ఢిల్లీలో గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా సదాశివపేట పట్టణంలోని ఆదివారం నాడు శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానంలో పట్టణ ప్రజలు మరియు వారి భక్తులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దైవజ్ఞ శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ పట్టా పొందడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. గత 20 సంవత్సరాలుగా జ్యోతిష్య వాస్తు శాస్త్రాలపై చేస్తున్న పరిశోధనకు గాను మరియు విశేష సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకుగాను ఈ గౌరవ డాక్టరేట్ పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సత్సంగ సభ్యులు మరియు ఇతర భక్తులు పాల్గొన్నారు.



# రాఘవరావు కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) కొమరగిరి రాఘవరావు తండ్రి కొమరగిరి రంగారావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.



# గుండం జాతర ఉత్సవాలు.

**సోమ, మంగళ, బుధవారం మూడు రోజులపాటు కొనసాగనున్న ఉత్సవాలు.**

**ఆలయ కమిటీ పెద్దలు కులకర్ణి నరసింహారావు.**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

నేటి నుండి గుండం జాతర ఉత్సవాలు. సదాశివపేట పట్టణంలోని మాతృశ్రీ జానకమ్మ రఘునాథ స్వామి ఆలయం గుండం జాతర ఉత్సవాలను సోమవారం నుండి బుధవారం వరకు మూడు రోజులపాటు నిర్వహించే జాతర ఉత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ పెద్దలు కులకర్ణి నరసింహారావు ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం నాడు మాతృశ్రీ జానకమ్మ రఘునాథ స్వామి వార్ల లఘున్యాసక పూర్వక రుద్రాభిషేకం 11 గంటలకు కులకర్ణి నరసింహారావు గృహం నుండి శ్రీ వార్ల పల్లకి సేవ ఊరేగింపు ఆలయం వరకు మొదలవుతుందని,పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ 9 గంటల నుండి తెల్లవారులు సదాశివపేట భజన భక్త బృందం వారిచే కార్యక్రమం. మంగళవారం నాడు శ్రీవార్లకు లఘున్యాసక రుద్రాభిషేకం బిల్వార్చన సాయంత్రం 5 గంటలకు శ్రీశ్రీశ్రీ బాల మారతాండా మహారాజ్ చైనాయాజి సమక్షమున శ్రీశ్రీశ్రీ వైకుంఠ దత్తు మహారాజు బీదర్ వాస్తవ్యచే హరికథ కాలక్షేపం తెల్లవారులు వివిధ భజన కళాకారులచే భజన బుధవారం నాడు స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు సాయంత్రం అగ్నిగుండం గోపాల కళా హారతులు తదుపరి శ్రీవారి పల్లకి ఊరేగింపు జరుగుతాయి. ఇట్టి కార్యక్రమంలో బ్రాహ్మణ సమారాధన 25న జీర్లపల్లి వెంకన్న మహా ప్రసాద వితరణ మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ధార్మిక కార్యక్రమంలో చుట్టూ మండల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలని కులకర్ణి నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు.





# సింగూరు చౌరస్తాలో బ్రిడ్జి నిర్మించాలి

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ స్పందించాలి**

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**



కాశపాగ ఇమ్మయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుమాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని తాడ్దాన్ పల్లి చౌరస్తా వద్ద బ్రిడ్జి నిర్మించాలని గతంలో అనేక మార్లు ఉమ్మడి పుల్కల్ మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు గతంలో రోడ్లపై ధర్నాలు చేసి ఇక్కడ బ్రిడ్జి నిర్మిచాలని పలు మార్లు వివిధ పద్ధతులలో నిరసనలు చేశారు అయినా జాతీయ రహదారి సంస్థ నిమ్మకునీరేత్తిన విదంగా వ్యవహారిస్తూ కాలం వెళ్ళాదిశారు.అప్పుడున్న భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఉమ్మడి పుల్కల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యులు తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఇచ్చిన సంగతిని అయన గుర్తు చేస్తూ అప్పుడు ఉన్న జిల్లా పరిషత్ చైర్మన్ గౌరవ శ్రీ మంజుశ్రీ జైపాల్ రెడ్డికేంద్ర మాత్రులకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు ఉమ్మడి పుల్కల్ మండలంలోని మెజారిటీ గ్రామలైన 18 గ్రామాలు మరియు తండా వాసులు వివిధ కార్యక్రమాల నిమిత్తం ప్రతిరోజు వేల మంది ప్రభుత్వ ప్రైవేటు పనుల నిమిత్తం అలాగే జీవనోపాధి కొరకు ప్రతిరోజు సంగారెడ్డికి రావాల్సి అవసరం ఎంతైనా ఉంది కాబట్టి ఈ వస్తు పోతున్న సందర్భాలలో రోడ్డు దాటుతుండగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఎక్కువగా ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ మంత్రులు దామోదర్ రాజనర్సింహ రాష్ట్రం లో ఉన్నత స్థానంలో ఉన్నారు కాబట్టి ఈ సమస్యకు పరిష్కారం చూపే అవకాశం మీ చేతిలో ఉంది కాబట్టి తప్పకుండాతాడ్ధన్ పల్లి చౌరస్తాలి లో బిర్జిని నిర్మించాలి అలాగే సుల్తాన్ పూర్ చెక్రియల్ గ్రామం లో కూడా బిర్జి నిర్మించి ఉమ్మడి పుల్కల్ మండల ప్రజల ప్రాణాలను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# త్వరలో భవన నిర్మాణ కార్మికుల మహాసభ

**జై స్వరాజ్ పార్టీ నాయకుడు గోల్కొండ రత్నం వెల్లడి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి షాదినగర్.**

త్వరలో జై స్వరాజ్ పార్టీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల మహాసభను నిర్వహించాలని జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించినట్లు ఆ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం వెల్లడించారు. కాంగ్రెస్ పాలనలో భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత కార్మికుల పరిస్థితి చాలా దారుణంగా మారిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్లోని మెట్టు గూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో జరిగిన ట్రేడ్ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశంలో రత్నం మాట్లాడుతూ వలస కార్మికుల వల్ల స్థానిక అసంఘటిత కార్మికుల ఉపాధి అవకాశాలు తగ్గాయని అన్నారు. మరోవైపు కనీస వేతనం భవన నిర్మాణ కార్మికులకు అందడం లేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే భవన నిర్మాణ కార్మికులకు సొంతింటి కళ నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ త్వరలో హైదరాబాద్లో మహాసభ నిర్వహించనున్నామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జై స్వరాజ్ పార్టీ ఇంఛార్జి మార్ల ఆంజనేయులు, జై స్వరాజ్ పార్టీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కృష్ణ నాయక్, ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ నాయకులు జయరాజ్, ముక్క కనక స్వామి, గూడెపు రాజు, వోడికల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాసాల బుచ్చిరెడ్డి గారి జన్మదిన వేడుకలు...

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి జన్మదిన వేడుకలను సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు... జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పాల్గొని , శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు... జన్మదిన వేడుకల్లో విజేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చింత సాయినాథ్, కౌన్సిలర్ రామప్ప , జీవీ శ్రీనివాస్, విఠల్ ,విష్ణు , మాసుద్, రామగౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...





# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది::

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**డోర్ లాక్, వలస వెళ్లిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి**

**-జిల్లాలో చేపట్టిన చర్యలను డిప్యూటీ సీఎం వివరించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార?ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ సర్వే పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. వలస కుటుంబాలు డోర్ లాక్ కుటుంబాలను గ్రామాలకు పిలిపించి సర్వే జరుపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో, సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు ఇతర జిల్లా ఉన్నతాధికారులు ఆయా మండలాలలో పర్యటించినప్పుడు తరచూ సంక్షేమ వసతి గృహాలను, సంక్షేమ గురుకుల పాఠశాలలను తనిఖీ చేసేలా ఆదేశించినట్లు తెలిపారు. తనిఖీ సమయంలో భోజనం చేసేలా, కిషన్ షెడ్డు, వంట సామాగ్రి పరిశీలించేలా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. అన్ని సంక్షేమ వసతిగృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.



# దైవజ్ఞ శ్రీనివాస్ మూర్తిగారు ఢిల్లీలో గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట).**

పట్టణంలోని ఆదివారం నాడు శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానంలో పట్టణ ప్రజలు మరియు వారి భక్తులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దైవజ్ఞ శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ పట్టా పొందడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. గత 20 సంవత్సరాలుగా జ్యోతిష్య వాస్తు శాస్త్రాలపై చేస్తున్న పరిశోధనకు గాను మరియు విశేష సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకుగాను ఈ గౌరవ డాక్టరేట్ పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సత్సంగ సభ్యులు మరియు ఇతర భక్తులు పాల్గొన్నారు.



# వన భోజనాలతో ఐక్యత,స్నేహభావం పెంపొందుతాయి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**

కార్తీక మాస వనభోజనాలతో ఐక్యత,స్నేహభావం పెంపొందుతుందని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ గారు... శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్పల్లి చిత్తారమ్మ దేవాలయంలో ఏర్పాటుచేసిన కూకట్పల్లి కౌండిన్య సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక వనభోజనాల కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే చోట చేరి సామూహిక భోజనాలు చేయడం అభినందనీయమన్ని,కార్తీకమాస వన భోజనాలు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.%ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు శేరిలింగంపల్లి కౌండిన్య సేవా సమితి అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్,నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,ఏకాంత్ గౌడ్,యాదగిరి గౌడ్,సుధాకర్ గౌడ్,కరుణాకర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,పుట్ట వినయ్ కుమార్ గౌడ్,హరినాథ్ గౌడ్,విష్ణు,మహిళా నాయకులు కల్పన ఏకాంత్ గౌడ్,శిరీష సత్తూర్ తదితరులు పాల్గొన్నారు.






# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 24**

నారాయణఖేడ్ మండలం అబ్బెంద గ్రామ మాజీ ఎంపీటీసీ మల్లన్న గారి తమ్ముడు పాపన్న గారి నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్ పాటిల్ వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



# ప్రజా పాలన వజ్రోత్సవాలలో సాంస్కృతిక సారధి ప్రదర్శన

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 24 )**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన ఏడాది కాలంలో చేసినటువంటి సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు 6 గ్యారంటీల అమలు పై జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బిఎస్ఎన్ఎల్,తపాల కేంద్రాల ప్రధాన కూడల్లలో మరియు గుంటూరు పల్లి చెల్మెడ ఆస్పత్రి కమాన్ వద్ద సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ, గృహజ్యోతి ఉచిత కరెంటు,గృహలక్ష్మి సబ్సిడీ ద్వారా గ్యాస్,మహాలక్ష్మి పథక%శీ% ఉచిత బస్సు ప్రయాణం,50 వేలకు పైగా ఉద్యోగాలు కల్పన, రెసిడెన్షియల్ స్కూల్లో మెరుగుపరచడం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం తదితర పథకాలపై పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు కార్యక్రమంలో కళాకారులు దుర్గ%శీ% మురళి,ఓల్లాల వాణి,పొద్దుపోడుపు శంకర్, కైరి తిరుపతిగౌడ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి,సోనీపటేల్,పంతంగి అర్చన,చిలుమలరాదా,గసిక%శీ%టి సంధ్య,కంసాని ఉదయ,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



# గుంతల మయంగా మారిన రోడ్డు

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివ్వంపేట మండలం సికింద్లపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయనికి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది.గుంతలుగా మారిన రోడ్లతో స్థానిక వాహన దారులు భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలని స్థానిక వాహనదారులు,భక్తులు కోరుతున్నారు.



# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

## తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలం శభాష్ పల్లి గ్రామానికి చెందిన షేక్ మొయినుద్దీన్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటానని 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందిఅదే గ్రామానికి చెందిన ముస్కూరు సాయిలు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం వేసుకున్న ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా అలాగే 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది మండలంలోని చండీ గ్రామానికి చెందిన కుమ్మరి చిత్తారి మరణించగా ఆకుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 5000 రూపాయలు అందజేశారు ఆయనతోపాటు పాల్గొన్న శభాష్ పల్లి తాజా మాజీ సర్పంచ్ పార్వతి సత్యం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి ఉస్మాన్ నర్సింలు యాదగిరి రమేష్ స్వామి రాజు యాదగిరి ఆంజనేయులు బాలేష్ సురేందర్ శేఖర్ నరేష్ మధు అరవింద్ చెంది గ్రామ టిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు ముత్యం రెడ్డి చాకలి గోపాల్ గిరి మల్లయ్య గోపాల్ యాదగిరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# మహిళా అదృశ్యం కేసు నమోదు చేసిన

## ఏ ఎస్ ఐ శ్రీనివాస్

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన మార్కంటి రాకేష్ తండ్రి శంకరయ్య వయసు 25 సంవత్సరాలుగా గారు శివంపేట పోలీస్ స్టేషన్ వచ్చి దరఖాస్తు ఇచ్చినారు అందులో అతని భార్య అయిన మార్కంటి వీణా వయసు 23 సంవత్సరాలు గారు.నిన్న తేది 23 11 2024 నాడు ఉదయం 9 గంటలకు రాకేష్ పని నిమిత్తం శివంపేట కి వెళ్లగా అతని తల్లిదండ్రులు, భార్య వీణ పొలం వద్దకు వెళ్ళినారు మధ్యాహ్నం ఒకటి గంటలకి వీణ పొలం నుండి తినడానికి ఇంటికి వెళ్ళింది అయితే మధ్యాహ్నం మూడు గంటలకి రాకేష్ తల్లిదండ్రులు ఇంటి కి వెళ్లగా వీణ కనిపించలేదు చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికిన ఎలాంటి దొరకలేదు అని రాకేష్ శివంపేట పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా శివంపేట పోలీసు వారు కేసు నమోదు చేసిన ఏఎస్ఐ శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారు.



# గెట్ టుగెదర్ పార్టీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం......

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

పెద్ద శంకరంపేట్ జి .హెచ్ .ఎస్ .బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వముగా, అహ్లాదకరంగా సాగింది. పెద్ద శంకరంపేట్ మండలంలోని పూర్వ విద్యార్థులు పదవ తరగతి చదివిన 2005 - 2006విద్యార్థులంతా కలిసి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో చిన్న నాటి జ్ఞాపకాల కలబోతలతో కార్యక్రమం సాగిన తీరు అపూర్వం. తమకు పాఠాలు బోధించిన గురువులతో సరదాగా అంత్యాక్షరి పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు.18 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చిన్న నాటి స్నేహితులమంతా కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని, మాకు పాఠాలు బోధించిన గురువులతో సరదాగ గడపడం మదురానుభూతిని కలిగించిందని, పుస్తకాలతో కుస్తీ పట్టిన రోజులు గుర్తుకు వచ్చాయని ఆత్మీయ సమ్మేళన నిర్వహించిన నరేష్ గౌడ్ రాంబాబు అశ్విన్ అనిల్ కుమార్ ఎండి సాజిత్ మహేష్ గౌడ్ అన్నారు. సంవత్సరాల క్రితం చదివిన పాఠశాల విద్యార్థులు అంతా కలిసి మమ్మల్ని ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించడంతో కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని, విద్యార్థులతో కలిసి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవడం సంతోషాన్నిచ్చిందని అధ్యాపక బృందం ఆత్మీయ సమ్మేలన నిర్వాహకులను పాఠశాల ఉపాధ్యాయులు పి ఈ టి మధుసూదన్ రెడ్డి అభినందించారు........



# సోమేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలం గుడి ఊరు గ్రామంలోని శ్రీమన్ మహా గణాధిపతి సహిత పార్వతీ సోమేశ్వర స్వామి దేవాలయంలో శిలా ధ్వజ స్థంభం ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ పుణ్యహవాచనం,పంచ గవ్య ప్రాషణ , ఆచార్యది రుత్విక్ వరణ0 దీక్షా ధారణ , అంకురార్పణ, అఖండ దీపస్థాపన,పంచ మండపారాధన, జలాదివాసం,వాస్తు పర్యగ్నీకరణం మూల విరాట్ కి అభిషేకం,సాయంకాలం, దాన్యాధివాసం, పుష్పాధివాసం, అన్నాధివాసం,శయ్యదివాసం, స్థాపిత దేవతా హెూమం,ప్రదోష కాల పూజ ,హారతి, మంత్రపుష్పం జరిగినది.శాస్త్రుల లలితా మణిక్యశర్మ గారి కనుసన్నల్లో కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ధ్వజ స్థంభం దాత ఇంద్రేశం గ్రామ నివాసులు పట్లోల్ల బలరాం గారి కుమారులు మరియు కుమార్తెలు మరియు శివంపెట్ నివాసులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ మరియు చంది నివాసి పుల్లగుర్ల అంజిరెడ్డి గార్లు, మరియు కావేటి యాదగిరి యాదవ్ దంపతులు ,కామాలయ్యగారి సత్యనారాయణ , శివంపేట్ మండల బీజేవైఎం అధ్యక్షులు బల్కంపేట భాస్కర్, అరిగే యాదగిరి మరియు రమణ గౌడ్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.పోగుల కొండ వేంకటేశ్వర శర్మ మరియు బ్రాహ్మణ బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.





# శంకర్‌పల్లిలో కలగానే ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల

**శంకర్పల్లి నవంబర్ 24 తెలుగు వెలుగు**



ఉన్నత విద్యకు దూరమవుతున్న పేద విద్యార్థులు: తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం జనరల్ సెక్రెటరీ వడ్ల కృష్ణ శంకర్‌పల్లి మండల పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని పాలకులు ఇచ్చిన హామీ నేటికీ అమలుకు నోచుకోవడం లేదని తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం జనరల్ సెక్రెటరీ వడ్ల కృష్ణ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల, మున్సిపాల్టీకి చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించలేని పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంతంలో ఉన్న పెద్ద ఇంజనీరింగ్ కాలేజీల్లో వివిధ రాష్ట్రాల విద్యార్థులు వచ్చి చదువుకుంటుంటే.. స్థానిక విద్యార్థులకు మాత్రం కనీసం ప్రభుత్వ జూనియర్ కళాశాల అందుబాటులో లేకపోవడం గమనార్హం. ప్రైవేటు కళాశాలల్లో ఫీజులు చెల్లించే స్థోమత లేక పేద విద్యార్థులు, ఆడపిల్లలు విద్యకు దూరమవుతున్నారు.కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం.. మరిచిపోవడం నేతలకు పరిపాటిగా మారింది. 2004, 2009, 2014, 2019, 2023 ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. మండల, మున్సిపల్ పరిధిలో ప్రతీ ఏటా ఎంతో మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు.జూనియర్ కాలేజీతో పాటు డిగ్రీ కళాశాల కూడా శంకర్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసే విధంగా చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య చొరవ తీసుకోవాలని, సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడాలని వడ్ల కృష్ణ కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

## తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలం చండి గ్రామంలో ఇటీవల మరణించిన కుమ్మరి చిత్తరి కుటుంబన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు ఆపద్బాంధవుడు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి కుటుంబానికి తన సొంత నిధుల నుండి 5000.వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యాంరెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి,కృష్ణ రెడ్డి,కుమ్మరి రాజయ్య, కుమ్మరి నర్సిములు, కుమ్మరి గోపాల్, చాకలి మల్లయ్య, కుమ్మరి గిరి, కుమ్మరి గోపాల్, కుమ్మరి బిక్షపతి,కుమ్మరి యాదగిరి కుమ్మరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# శంకర్పల్లి మున్సిపల్ లో ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు పూజలు

**నవంబర్ 24 తెలుగు వెలుగు**

సామాజిక సమరసత ఆధ్వర్యంలో శంకరపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డిఎంఆర్ గార్డెన్స్ లో కార్తీక మాసం పురస్కరించుకొని సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 132 కుటుంబాలు, వివిధ గ్రామాల భక్తుల చేత పూజారులు పవన్ పంతులు పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సామాజిక సమరసత కన్వీనర్ అప్పల ప్రసాద్ జి గారు మాట్లాడుతూ కులాలకతీతంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి కుటుంబంలో తమ పిల్లలకు భక్తి కథలు చెప్పాలి అని మాతృమూర్తులకు తెలియజేశారు.టీవీ సీరియల్ చూడడం మానేసి కుటుంబ బలోపేతం కోసం తల్లి తండ్రులు వారితో ప్రేమగా మసలు కోవాలని కోరారు. భారతీయ సంస్కృతి యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ పిల్లల చేత మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అతిథిదేవోభవ అని పలికించారు.కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్, ఇతర సభ్యులు సత్యనారాయణ, జిల్లా కన్వీనర్ దామోదర్ రెడ్డి, శంకర పల్లి సమరసత సభ్యులు కవ్వగూడెం శ్రీను, లక్మా రెడ్డి, నందు, %=రూ% కార్యకర్తలు తీగుళ్ళ నర్సింలు, నరసింహ రెడ్డి, అచ్చిరెడ్డి, నాగిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, జయరాం రెడ్డి, మహేందర్ రెడ్డి,గోపాల్, అచ్చిరెడ్డి, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.





## ఆసిఫాబాద్ లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి చెస్ పోటీలు

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 24**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి చెస్ పోటీలను ఆసిఫాబాద్ లోని ట్రైబల్ ఆశ్రమ స్పోర్ట్స్ స్కూల్ లో జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు సంపత్ కుమార్ ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా ఏడూ ఓపెన్ టు ఆల్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అండర్ 11,12,13,14,15 విభాగాలలో పోటీలు ఉంటాయి అన్నారు. క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ అథారిటీ సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.





## విధి నిర్వహణలో భాగంగా తీవ్రంగా గాయపడిన

### బీట్ ఆఫీసర్ గుమ్ముల వెంకటేష్.

**తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 24**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామంలో బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న గుమ్ముల వెంకటేష్ వీధి నిర్వహణలో భాగంగా తాళ్ల పేట్ వైపు బైకుపై. వెళ్లే సమయంలో సుమారుగా 8:30 సమయంలో ప్రమాదానికి గురైనారు అతని 108 అంబులెన్స్ లో లక్షెట్టిపేటకు తీసుకువెళ్లగా అతనిని చికిత్స నిమిత్తం హైదరాబాద్కు తరలించారు ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## కార్తీక వనభోజనాలు

**హుజూర్ నగర్:తెలుగు వెలుగు**

పట్టణంలోని పాత బజార్ లో గల గౌడ కులస్తులు ఆదివారం కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా రామస్వామి గుట్ట వద్ద గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు మహిళలకు చిన్నారులకు క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు కార్యక్రమాలలో పాలకూరి బాబు, సోమ గాని రామన్న, సోమ గాని కృష్ణమూర్తి, గుండు వెంకటేష్, నాగార్జున, చెన్న గాని సైదులు, పుల్లెంల విజయ్, సోమ గాని లక్ష్మమ్మ, నాగయ్య, నవీన్ సోమగాని వంశ బంధువులు చెన్నగాని, కారింగుల, పాలకూరి, గుండు, పుల్యాంల, పోలగాని, వల్లపుదాసు, ఐల కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యెల్లంల

**తెలుగు వెలుగుయాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 25**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధమల్ల ఎల్లయ్య తల్లీ గంధమల్ల ఈరమ్మ ఇటీవల మరణించడంతో ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/-రూ,, ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జనగా%శీ% ఉపేందుర్ రెడ్డి,కాటేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పడమటి రాంరెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల మధు గౌడ్,గంధమల్ల నరసింహ, పచ్చిమట్ల మహేష్ గౌడ్, గంధమల్ల మధు, శ్రీను,పచ్చిమట్ల రాజు,తదితరులు పాల్గొన్నారు.



# ఏ విజయం కూడా అంత సులువుగా రాదు.. దానికోసం బాగా కష్టపడాలి

**ఎన్.ఎం.ఎం.ఎస్ పోటీ పరీక్షలకు హాజరవుతున్న విట్యాల ఉన్నత పాఠశాల విద్యార్థులు**

**విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేసిన ప్రధానోపాధ్యాయుడు ఆవుల రవి**

**పాఠ్యపుస్తకలతో పాటు జనరల్ నాలెడ్జ్ కరెంట్ అఫైర్స్ పూర్తి పట్టు ఉండాలి**

**నిరాశ నిస్పృహలకు లోను కావద్దు పరాజయం విజయానికి తొలిమెట్టు**

**విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆవుల రవి**

**తెలుగు వెలుగు షాద్ నగర్, నవంబర్ 25:**

విట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎన్.యం.యం.ఎస్ పరీక్షకు విద్యార్థులు హాజరవుతున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆవుల రవి వారి హాల్ టికెట్లు అందించారు. ప్రధానోపాధ్యాయుడు ఆవుల రవితోపాటు ఉపాధ్యాయులు కల్పన, శేఖర్, మల్లికార్జున శర్మ, వెంకటరమణ విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పారు. విట్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల రవి మాట్లాడుతూ విద్యార్థులు ఏవైనా పోటీ పరీక్షలు రాయాలనుకున్నప్పుడు తరగతులు జరుగుతున్నప్పుడు శ్రద్ధగా విని ఇంటికి వెళ్ళాక మళ్ళీ ఒకసారి రివిజన్ చేసుకుని ఏమైనా సందేహాలు వచ్చినప్పుడు సబ్జెక్టుకు సంబంధించిన ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని, కేవలం పాఠ్యపుస్తకాలు మాత్రమే కాకుండా జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, వార్త పత్రికలు చదువుతూ ప్రపంచంలో ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సాధన చేస్తూ ఉంటే పోటీ పరీక్ష ఏదైనా కూడా ఆశించిన ఫలితాలను సాధించవచ్చని, చిన్న చిన్న లక్ష్యాలను ఏర్పరచుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నప్పుడు ఒక్కొక్కసారి అనుకున్న ఫలితాలు రాకపోతే నిరాశ చెందకుండా పరాజయాల నుంచి పాఠాలు నేర్చుకొని తప్పులను సరిదిద్దుకుంటూ గెలుపుకు మార్గాలను అన్వేషించాలని, ఓటమి చెందినప్పుడు ఏమాత్రం నిరాశ చెందకుండా ఆశావహ దృక్పథంతో అనుకున్న ఫలితాలను భవిష్యత్తులో సాధిస్తామని నమ్మకాన్ని కలిగి ఉండి, సరి అయిన ప్రణాళిక బద్ధమైన ప్రిపరేషన్, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చాన్నారు. ఎన్.ఎం.ఎం.ఎస్ సెలెక్ట్ అయిన విద్యార్థులకు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున సంవత్సరానికి 12000 స్కాలర్షిప్ రూపంలో అందుతుందని తద్వారా తల్లిదండ్రుల పైన ఆర్థిక భారం తగ్గించి విద్యార్థులు చదువుకునే సమయంలోనే మంచి జ్ఞానాన్ని సంపాదిస్తే విజ్ఞానం తోటి తనే వచ్చి చేరుతుందని విద్యార్థులు తమ కాళ్ల పైన తాము నిలబడ్డాము అన్న నమ్మకం ఉంచుకొని భవిష్యత్తులో మరిన్ని మంచి విజయాలు సాధించి చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావచ్చని విట్యాల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆవుల రవి తెలిపారు విద్యార్థులు కష్టపడి ఇష్టపడే సంపాదించుకున్న విజయం మాత్రమే సంతోషాన్ని నమ్మకాన్ని ఇస్తుంది ఏ విజయం కూడా తనంతట తాను సులువుగా ఒళ్ళో వచ్చి చేరదని ఏ జయం అయినా శోధించి సాధించాలి అప్పుడే అందరికీ ఆదర్శంగా నిలుస్తామని విట్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల రవి తెలిపారు.







## రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు ఎంపికైన ఆలేరు విద్యార్థులు

### ఎంపికైన విద్యార్థులు శనిగరం పార్థసారథి, రాజబోయిన మణి

**తెలుగు వెలుగు ఆలేరు మండలం నవంబర్24**

68వ ఎస్ జి ఎఫ్ ఉమ్మడి నల్గొండ హాకీ అండర్ 14 బాలుర విభాగంలో ఆలేరు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య తెలిపారు. ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శనిగరం పార్థసారథి, రాజ బోయిన మణి లు ఈనెల 28 నుండి జరిగే రాష్ట్రస్థాయి క్రీడలలో భాగంగా కరీంనగర్ జిల్లా హుజరాబాద్ పట్టణంలో జరిగే క్రీడా పోటీలకు హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు దాసరి మంజుల, ఉపాధ్యాయులు అభినందించారు.







## జూకంటి ఐలి మల్లయ్య స్మారక స్తూపం ఆవిష్కరణ

### మల్లయ్య స్మారక స్థూపానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

**తెలుగు వెలుగు ఆలేరు మండలం నవంబర్24**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామ సిపిఎం మాజీ కార్యదర్శి, సీనియర్ నాయకుడు కామ్రేడ్ జూకంటి ఐలి మల్లయ్య స్మారక స్థూపాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరు గ్రామ పోరాటాలకు పుట్టినిల్లుని, ఎందరో వీరులను కన్నా పోరాటాల గడ్డ టంగుటూరని కొనియాడారు. పార్టీ సీనియర్ నాయకుడుగా జూకంటి అయిలీ మల్లయ్య ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశాడని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టి ఎర్రజెండా నాయకత్వం లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు స్మారక స్థూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, గ్రామ సహాయ కార్యదర్శి కూరాకుల మల్లికార్జున్, మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్, జిల్లా నాయకులు, సుదగాని సత్య రాజయ్య, నల్ల మాస తులసయ్య, రావణ్, గ్రామ కార్యదర్శి మడిపల్లి ఉప్పలయ్య, నాయకులు ఎలగందుల రాములు, గనగాని మల్లేష్, గ్యార అశోక్, మాదాని నవీన్, నల్ల మాస ఉదయ్, జూకంటి అయిలీ మల్లయ్య కుమారులు జూకంటి సిద్ధులు, జూకంటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**హుజూర్ నగర్:తెలుగు వెలుగు**

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి హుజూర్నగర్ నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు ఆదేశాల మేరకు ఆదివారం అంజలిపురం అల్లిపురం హలో మాల చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు .ఇట్టి ఆవిష్కరణ కార్యక్రమంలో అల్లిపురం మాజీ సర్పంచ్ కొలపుడి వెంకయ్య రాయిరాల జ్వనిస్, రాయిరాల చిన బాలశౌరి, విజయ సౌజన్య సుశీల పట్టేటి బాలు పట్టేటి రాజశేఖర్ పట్టేటి రాజు పట్టేటి వినోద్ శైలజ విజయ మీనా రాయిరాల జ్యోతి చంద్రకళ చెరుకూరి యశోద పట్టేటి సునీత, నవ్య నవనీతమ్మ విక్టోరియా సైదమ్మ అల్లపురి నీలమ్మ పట్టేటి సుశీల పట్టేటి వీరస్వామి పట్టేటి సుష్మ మరియు పట్టిటి రవిబాబు అంజలిపురం మాజీ సర్పంచ్ అల్లపురి శోభ శ్రీనివాస్, మహిళలు యూత్ తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి కార్యదర్శి ఐషా మస్రాత్ ఖాన్ రికార్డుల పరిశీలన

**తెలుగు వెలుగు ఆలేరు మండలం నవంబర్ 24**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్ర కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఐషా మస్రాద్ ఖాన్ ఐఏఎస్ ఉమ్మడి కార్యదర్శి ఆదివారం సందర్శించారు ఈ సందర్భంగా ఫార్మసీ ఫైర్ సంబంధించి అన్ని రికార్డులను తనిఖీ చేశారు ఓపి డెలివరీలను దయచేసి ఆరోగ్యశ్రీ సేవలు చాలా బాగున్నాయని పారిశుద్ధం మరియు ఆహారం అన్ని అవకాశంగా ఉంచాలని కార్పొరేట్ హాస్పిటల్ గా మెంటల్ చేస్తున్నారని పేర్కొన్నారు అనంతరం సూపర్డెంట్ స్వప్న రాథోడ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాదరావు, శిరీష ,రజని, స్వప్న ,మూర్తి ,ఊర్మిళ, మంజుల ,మమత ఆరోగ్య మిత్ర కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.



# సాయి రెడ్డి మృతికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోండి

## – బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**తెలుగు వెలుగు నవంబర్ 24 కల్వకుర్తి**

కల్వకుర్తి గవర్నమెంట్ హాస్పిటల్లో విలేకరుల సమక్షంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వంగూరు మండలము కొండారెడ్డిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు సాయి రెడ్డి 85 సంవత్సరాల వయసులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం ఆయన ఆత్మహత్యకు గల కారణాలు స్వయాన సీఎం రేవంత్ రెడ్డి అన్నదమ్ములే కారణమని ఆయన మరణ వాంగ్మూలం ద్వారా మృతుడు సాయి రెడ్డే తెలపుతూ నాకు ఏ పార్టీతో సంబంధం లేదు నాది దేవుని పార్టీ అని చాలా క్లియర్ గా లేఖలో రాశాడు ఆయనను వేధించిన తీరు చాలా బాధాకరమని పోలీసుల తీరు చూస్తుంటే ఆశ్చర్యమేస్తుందని ముఖ్యమంత్రి ఆయననే హెూం మంత్రి ఆయననే అని భయపడుతున్నారా లేకపోతే సీఎం రేవంత్ రెడ్డికి ఎంత మంది బ్రదర్స్ ఉన్నారో వారందరూ కూడా రాజ్యాంగేతార శక్తులుగా వ్యవహరిస్తూ పోలీసులను తన గుప్పెట్లో పెట్టుకుని ఆడిందే ఆట పాడిందే పాటఅన్న తీరును చూషీ భయ పడుతున్నారా మరి ఎందుకు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ లో కీలకమైన సెక్షన్ 108 ఈ ఎం ఎస్ సెక్షన్ ను డ్రాప్ చేసిన తీరు నాకు చాలా ఆశ్చర్యమేసిందని నేను కూడా ఈ పోలీస్ శాఖలో పనిచేసిన సాయి రెడ్డి చనిపోయిన విషయం సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి రైతుల పక్షాన సోషల్ మీడియా వారియర్స్ పై విరుచుకుపడి నానా కేసుల పెట్టి ఇబ్బందులు పెడుతుంటారు మరి వీరిపైన ఎందుకు చర్యలు తీసుకోవటం లేదు ముఖ్యమంత్రి ఆయనే హెూంమంత్రి ఆయనే కాబట్టి నేను డిజిపిని మీడియా మిత్రుల సమక్షంలో అడుగుతున్న దోషులపై చర్యలు తీసుకోవాలని డీజీపిని మీడియా ద్వారా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్ సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎముక జంగయ్య కొమ్ము శ్రీనివాస్ యాదవ్ గోకమల్ల రాజు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ఎస్పీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# పాము కాటుకు గురైన బండు పటేల్ ను పరామర్శించిన ఖానాపూర్ ఎమ్మెల్యే

**జన్నారం 24 నవంబర్ ( తెలుగు వెలుగు)**

పాము కాటుకు గురై ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిరికొండ మండలం రాజంపేట గ్రామానికి చెందిన బండు పటేల్ ను ఆదివారం ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు.అయనతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తిశారు.మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచించారు.ఈ సందర్భంగా రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.



# ఇది బీజేపీ పోలింగ్ బూత్ కార్యకర్తల విజయం

### మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ మహా కమలం, మహాయుతి కూటమి ప్రభంజనం

### కంగు తిన్న కాంగ్రెస్ పార్టీ..మహారాష్ట్ర గెలుపుతో బిజెపి పాలిత రాష్ట్రాల సంఖ్య 19 కి చేరుకుంది

### బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం ఋషికేష్

**తెలుగు వెలుగు షాద్ నగర్, నవంబర్ 25:**



మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పై ఇది పూర్తిగా భారతీయ జనతా పార్టీ పోలింగ్ బూత్ కార్యకర్తల విశేష కృషి ఫలితమే అని, ఇది బూత్ కార్యకర్తల విజయం అంటూ రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు మఠం ఋషికేష్ సంతోషం వ్యక్తం చేశారు. 102 సీట్లలో పోటీ చేసి కేవలం 16 సీట్లతో సర్దిపెట్టుకున్న కాంగ్రెస్ ఇండియా కూటమిలో మొదటి నుంచి కూడా సరైన అవగాహన పొత్తు కుదరక అంతర్గతంగా కుస్తీలు పడటమే ఇండియా కూటమి పనిగా పెట్టుకుంది.

ఫ్రీ పోల్స్ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ భారతీయ జనతా పార్టీ 145 సీట్లకు పోటీ చేసి 135 సీట్లను కైవసం చేసుకున్న బిజెపి ఎన్డీఏ కూటమి షిండే శివసేన 57 మరియు అజిత్ పవర్ ఎన్సీపీ 41 ఎమ్మెల్యేలు గెలవడంతో మొత్తంగా 288 సీట్లకు గాను 235 గెలవడంతో చరిత్రలో ఇదొక చారిత్రాత్మక విజయంగా చెప్పవచ్చు.

పార్లమెంట్ ఎలక్షన్లు పూర్తయిన తర్వాత భారతీయ జనతా పార్టీ రానున్న అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో రాణించడం కష్టమే అని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు టీవీ డిబేట్లో సోషల్ మీడియా లో విస్తృత ప్రచారం చేస్తున్న వేళ నరేంద్ర మోడీ పనితీరు అమిత్ షా నడ్డాల వ్యూహ చాతుర్యంతో మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిందని రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం ఋషికేష్ తెలిపారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలి వివాహ వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**తెలుగు వెలుగు షాద్ నగర్, నవంబర్ 25:**

ఈరోజు షాద్ నగర్ రెడ్ రోస్ గార్డెన్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు చిరంజీవి సౌమ్య, చిరంజీవి విజయభాస్కర్ లను ఆశీర్వదించి వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మరియు మాజీ ఎంపీపీలు శివశంకర్ గౌడ్, ఖాజా ఇద్రిస్, షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాంద్ర కాశినాథ్ రెడ్డి, ఫరూఖ్ నగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు కొంకళ్ళ చెన్నయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# మానవత్వం చాటిన రేగోడ్ ఎస్సై

**రేగోడ్, తెలుగు వెలుగు**

నీరసంగా ఉన్న మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిపై రేగోడు ఎస్సై పోచయ్య మానవత్వం చాటారు. రేగోడ్ మండల కేంద్రంలో ఆదివారం విధి నిర్వహణలో భాగంగా పోలీస్ వాహనంలో వెళ్తున్న ఎస్సై పోచయ్యకు నీరసంగా ఉన్న మతిస్థిమితం లేని యువకుడు కనిపించాడు. వెంటనే తన వాహనాన్ని ఆపి మతిస్థిమితం లేని యువకుడి వద్దకు వెళ్లి తన వివరాలు అడిగే ప్రయత్నం చేయగా తన ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. తన పరిస్థితి అర్థం చేసుకొని పక్కనే ఉన్న పండ్ల షాపు నుండి పండ్లు, తన వద్ద ఉన్న వాటర్ బాటిల్ తీసుకొచ్చి ఇవ్వగా వాటిని తీసుకున్న మతిస్థిమితం లేని వ్యక్తి అమాయకంగా నమస్కారం చేసి తన కృతజ్ఞత చాటాడు. రోడ్డు పక్కన ఉన్న అనామాకులపై సైతం ఎస్సై పోచయ్య గమనించితనకు తోచిన సహాయాన్ని అందించడానికి స్థానికుల అభినందించారు. ఆయన వెంట కానిస్టేబుల్ శ్రీనివాస్, ఉమెన్ కానిస్టేబుల్ హంసవేణి ఉన్నారు.



# ఛలో కర్ణాటక డిసెంబర్ 8న .... ప్రథమ అఖిల భామావేశం..

**తెలుగు వెలుగు/ భద్రాచలం**

అఖిల భారత తపాలా గిరిజన ఉద్యోగుల హక్కులు,అధికారాలు,సంక్షేమ సాధనకై అఖిల భారత తపాలా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘాన్ని హైదరాబాద్ కేంద్రంగా 23 సెప్టెంబర్ న స్థాపించడం జరిగిందని వ్యవస్థాపకులు శ్రీ.మేడ నాగ సురేష్ ఓ ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా ప్రథమ అఖిల భారత సమావేశాన్ని డిసెంబర్ 8,2024 రోజున 23 సర్కిల్ లకు చెందిన గిరిజన ఉద్యోగులతో ఇంజనీర్ భవన్,కె.ఆర్ సర్కిల్,బెంగళూరు,కర్ణాటక రాష్ట్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని మరియు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శ్రీ.జాటోతు హుస్సేన్ నాయక్ , జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ , శ్రీ.యస్.రాజేంద్ర కుమార్ ,చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్, కర్ణాటక సర్కిల్ ,శ్రీ.కె.ప్రకాష్ ,చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్,ఆంధ్రప్రదేశ్ సర్కిల్ మరియు శ్రీ.డా.పివియస్ రెడ్డి ,చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ,తెలంగాణ సర్కిల్ లతో పాటుగా కర్ణాటక ,ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ , సిని ప్రముఖులు , పోస్టల్ డిపార్ట్మెంట్ లోని ఉన్నత అధికారులు కూడా హాజరవనున్నారు. ఈ సందర్భంగా మేడ నాగ సురేష్ ,అఖిల భారత ప్రధాన అధ్యక్షులు మాట్లాడుతూ ప్రథమ అఖిల భారత సమావేశానికి పోస్టల్ గిరిజన ఉద్యోగులు భారీ ఎత్తున హాజరయ్యి సమావేశాన్ని దిగ్విజయం చెయ్యవలసిందిగా "ఛలో కర్ణాటక" అనే నినాదాన్ని ఇవ్వడం జరిగింది.

# 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

**తెలుగు వెలుగు ఆలేరు మండలం నవంబర్ 24**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో మల్లేష్ ఇటీవల చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులను మాదిగ కుల సంఘం తరఫున ఆదివారం 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో మధు, రమేష్, మల్లేష్, బిక్షపతి ,వినయ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీని ఆదరించాలి

### ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

**తెలుగు వెలుగు ఆలేరు మండలం నవంబర్24**

ప్రజల సమస్యలు పరిష్కరించడంలో సిపిఎం పార్టీ ఎప్పుడు ముందుంటుందని, పార్టీని ఆదరించాలని సిపిఎం కార్యదర్శి ధూపాటి వెంకటేష్ అన్నారు. డిసెంబర్ 15, 16, 17 పార్టీ జిల్లా మూడవ మహాసభలను పురస్కరించుకొని ఆదివారం ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజల సమస్యల కోసం పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభల కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రజల నుండి స్వచ్ఛందంగా విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఏర్పాటు 8000 గడుస్తున్న ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని, వ్యవసాయమే జీవనాధారమైన చిన్న, సన్న కారు, మధ్యతరగతి రైతులకు సరైన సాగునీటి వసతి లేక వందల ఎకరాల భూములు బీడు భూములుగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి జిల్లా, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇంటింటికి సిపిఎం పార్టీ ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని సాధించేందుకు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకుల ధరలను పెరగకుండా నియంత్రించడంలో విఫలమయ్యారని, ధరలో వెంటనే తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తులసయ్య, పిక్క గణేష్, నిడిగొండ వాలి, గ్యార భాస్కర్, లక్ష్మయ్య, అశోక్ తదితరులున్నారు.



# సిపిఎం పార్టీని ఆదరించాలి

### ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

**తెలుగు వెలుగు ఆలేరు మండలం నవంబర్ 24**

ప్రజల సమస్యలు పరిష్కరించడంలో సిపిఎం పార్టీ ఎప్పుడు ముందుంటుందని, పార్టీని ఆదరించాలని సిపిఎం కార్యదర్శి ధూపాటి వెంకటేష్ అన్నారు. డిసెంబర్ 15, 16, 17 పార్టీ జిల్లా మూడవ మహాసభలను పురస్కరించుకొని ఆదివారం ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజల సమస్యల కోసం పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభల కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రజల నుండి స్వచ్ఛందంగా విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఏర్పాటు 8000 గడుస్తున్న ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని, వ్యవసాయమే జీవనాధారమైన చిన్న, సన్న కారు, మధ్యతరగతి రైతులకు సరైన సాగునీటి వసతి లేక వందల ఎకరాల భూములు బీడు భూములుగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి జిల్లా, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇంటింటికి సిపిఎం పార్టీ ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని సాధించేందుకు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకుల ధరలను పెరగకుండా నియంత్రించడంలో విఫలమయ్యారని, ధరలో వెంటనే తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తులసయ్య, పిక్క గణేష్, నిడిగొండ వాలి, గ్యార భాస్కర్, లక్ష్మయ్య, అశోక్ తదితరులున్నారు.



# ఎంపీ అనిల్ కుమార్ కు సన్మానం

**తెలుగు వెలుగు ఆలేరు మండలం నవంబర్24**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన దిన శరణ్య స్వచ్ఛంతా సేవాసమితి చైర్మన్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్,చింతల సాయిబాబా హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మెమొండ అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది నాగుల శ్రీనివాస్, అడ్వకేట్ జేఏసీ అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# హలో మాల ఛలో హైదరాబాద్ ..

## మాలల సింహగర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరణ..

**తెలుగు వెలుగు మేడిపల్లి నవంబర్ 24**

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగబోయే మాలల సింహగర్జన బహిరంగ సభ గోడ పత్రికను ఉప్పల్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆవిష్కరించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని మాల సంఘాల ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ అంబేద్కర్ సంకల్పంతో రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులను, రిజర్వేషన్లనుకాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి మాల వ్యక్తిపై ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో మాలల సంఖ్య తక్కువగా ఉందని ప్రత్యర్థుల అసత్య ఆరోపణలు ఖండిస్తూ, మాలలను రిజర్వేషన్లకు దూరం చేసే కుట్రలు తిప్పికొట్టాలని పిలుపు ఇచ్చారు. లక్షలాదిగా తరలి బహిరంగ సభను విజయవంతం చేసి మాలల ఐక్యత నిరూపించాల్సిన అవసరం ఉందని వివరించారు. మాస శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సందీప్ భూషణ్, నీరుడు అంజన్ కుమార్, వడ్డెపల్లి వెంకటేష్, కోంద్ర లింగస్వామి, సుదర్శన్, గద్ద క్రాంతి, బింగి శ్రీనివాస్, నవీన్, పురుషోత్తం, వీర, గణేష్, దామోదర్ మాస, అనిల్, సైదులు, శ్రీనివాస్, సుధాకర్, రాంబాబు, ప్రసాద్, మహేందర్, వెంకట్ ప్రసాద్, నరసింహ, మంద జితేందర్, రఘువరన్, బాలచందర్, సగరం నరేష్, బండారు బిక్షపతి, గుండం నాగేందర్, కిరణ్, విజయ్ కుమార్, వెంకటేష్, పరపల్లి నరసింహ,తాళ్ల చందు తదితరులు పాల్గొన్నారు.




# స్పెషల్ అధికారులతో ఆకస్మిక తనిఖీ వీరబాబు

## చీకటి గదిలో హాస్టల్,విద్యార్థులు

**మహబూబాద్ తొర్రూర్ తెలుగు వెలుగు నవంబర్ 24.**

యు ఎస్ ఎఫ్ ఐ మానుకోట జిల్లా కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ తోరూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఎస్టి స్కూల్ హాస్టల్ కాలేజ్ హాస్టల్ ని స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది అని వీరబాబు మాట్లాడుతూ అన్నారు ఈ ఆకస్మిక తనిఖీలు హాస్టల్లో విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైనటువంటి ఇబ్బందులు గురవుతున్నామని విద్యార్థులు వారి గోడును స్పెషలా అధికారికి వెల్లబోశారు కనీసం త్రాగడానికి మంచినీరు లేక హాస్టల్లో పడుకోవడానికి లైట్స్ లేక ఫ్యాన్స్ మైన రిపేర్ లో ఉండటం వల్ల తలుపులు లేక రూమ్స్ కు సరైనటువంటి ఆహారం లేక క్రరీస్ నాణ్యమైనటువంటి క్రరీస్ ఉండక తీవ్రమైనటువంటి ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు అన్నారు వీరబాబు మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారులు సైతం వస్తున్నారు పోతున్నారు విద్యార్థుల యొక్క బాగోగులు తెలుసుకుంటున్నారు కానీ హాస్టల్లో ఉన్న సమస్యలు విద్యార్థుల యొక్క సమస్యలు అధికారులకు తెలిసి కూడా విద్యార్థుల సమస్యల పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని వీరబాబు స్పెషల్ అధికారికి విన్నవించడం జరిగింది అధికారులు వస్తున్నారు పోతున్నారు కానీ సమస్యలు మాత్రం పోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు వేగవంతంగా విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వారు అన్నారు తల్లిదండ్రులను వదిలి హాస్టల్లో బాట పట్టిన విద్యార్థులకు అండగా ఎవరుంటారు అధికారులే కదా అధికారులు లేకపోతే ఎవరుంటారు అని వారు అన్నారు ఇక్కడ కనీసం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తొర్రూర్ %ఖూఖీ×% మండల నాయకులు వినయ్ సందీప్ కుమార్ సలీం ప్రణయ్ సుదీర్ క్రాంతి శ్రీను ఉమేష్ నాని తదితరులు పాల్గొన్నారు



# పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలి

## బి సి నాయకులు లింగంగౌడ్

**తెలుగు వెలుగు/ నవంబర్ 24 మిర్యాలగూడ**



పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బీసీలు చేస్తున్నటువంటి న్యాయమైన డిమాండ్లను బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మెజారిటీగా ఉన్నటువంటి బీసీల మనోభావాలను గౌరవించాలని, బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన అన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని లింగం గౌడ్ కోరారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**డోర్ లాక్, వలస వెళ్లిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి**

**కరీంనగర్ బ్యూరో తెలుగు వెలుగు**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార?ండ్ రాజధాని రాంచీ నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా లిఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,లి సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి కాబట్టి.. వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండేలా కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశు భ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో సుమారు మూడు లక్షలకు పైగా ఇళ్ళు ఉండగా ఇప్పటివరకు 95.1శాతం సర్వే పూర్తయిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో సర్వే పూర్తయిందన్నారు. జిల్లాలో సర్వే కు ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. హౌస్ లిస్టింగ్ చేసినప్పుడే ఇంటి యజమానులకు సమాచారం ఇచ్చామన్నారు.

ఎన్యూమరేటర్లు సర్వే కు వెళ్ళినప్పుడు ఇంట్లో ఎవరో ఒకరు కుటుంబసభ్యులు ఉంటున్నారని.. వారి ద్వారా వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇళ్లకు తాళం వేసి ఉంటే వారి ఫోన్ నెంబర్ తీసుకొని సర్వే గురించి సమాచారం ఇస్తున్నట్లు వివరించారు. మహిళా సంఘాలు, బీఎల్ఓలు, స్థానికుల సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. తాళం వేసి ఉన్న ఇళ్ళకు వెళ్లి డబుల్ చెక్ చేస్తున్నామని చెప్పారు. సర్వే ప్రక్రియను ప్రతి రోజు పర్యవేక్షిస్తున్నామని.. క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులను సమన్వయం చేసుకుంటూ అందరి వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎంకు వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), నగరపాలిక కమిషనర్ చాహత్ బా జ్ పాయ్ జడ్పీసీఈఓ వెంకటేశ్వర్లు సీపీవో కొమరయ్య,తదితరులు పాల్గొన్నారు





# కాసులు కొట్టుకో అక్రమ నిర్మాణాలు అక్రమ సెల్లార్లు కట్టుకో ...

**పాలకవర్గం అండదండలతో అక్రమ నిర్మాణాలు అక్రమ సెల్లార్ల తవ్వకాలు..**

**మేడిపల్లిలో ప్రధాన రహదారిపై అక్రమ సెల్లార్ తొవ్వడంతో కూలిన అపార్ట్మెంట్ కాంపౌండ్ వాల్..**

**భయబ్రాంతులతో పరుగులు తీసిన అపార్ట్మెంట్ వాసులు తప్పిన పెను ప్రమాదం...**

**ఈ సెల్లార్కు పర్మిషన్ లేదు కమిషనర్ త్రిలేశ్వరరావు..**

**తెలుగు వెలుగుమేడిపల్లి నవంబర్ 24**

మాదాపూర్ లోని సిద్దిక్ నగర్ లో ఘటన మరువకముందే మేడ్చల్ జిల్లా పిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి ప్రధాన రహదారిపై అనుమతులేని సెల్లారు గుంతలు తొవ్వడంతో పక్కనే ఆనుకుని ఉన్న అపార్ట్మెంట్ ప్రహరీ గోడ కుప్ప కూలింది. అది గ్రహించిన అపార్ట్మెంట్ వాసులు భయబ్రాంతులతో బయటికి పరుగులు తీశారు. కాసులు కొట్టుకో అక్రమ నిర్మాణాలు సెల్లార్లు కట్టుకో ఎటువంటి ప్రమాదాలు జరిగినా మాకేం సంబంధం అన్న విధంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం వ్యవహరిస్తున్నది. అని అపార్ట్మెంట్ వాసులు మండిపడ్డారు. ఈ సంఘటనపై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా మున్సిపల్ సిబ్బంది ఈ అక్రమ సెల్లారు నిర్మాణాన్ని పరిశీలించారు. పరిశీలించిన అనంతరం ఈ సేల్లారు కు ఎటువంటి అనుమతులు లేవని కేవలం జి ప్లస్ టు కె పర్మిషన్ ఇచ్చామని. ఈ అక్రమ నిర్మాణం పై తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ త్రిలేశ్వరరావు మీడియాకు తెలిపారు.. ఈ సంఘటనపై అపార్ట్మెంట్ వాసులు అక్రమంగా నిర్మిస్తున్న సెల్లార్ నిర్మాణ దారుని పై స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేసినట్టు అపార్ట్మెంట్ వాసులు తెలిపారు.

**అక్రమ సేల్లారు తవ్వకాలపై స్పందించిన బిజెపి నాయకులు ప్రభాకర్ రెడ్డి**

అక్రమ సెల్లారు తవ్వకాలపై జరిగిన సంఘటనపై స్థానిక బిజెపి నాయకులు ప్రభాకర్ రెడ్డి స్పందిస్తూ స్థానిక అధికార పార్టీ నాయకులు అండదండలతో నిర్మాణదారుడు చేపట్టిన అక్రమ సెల్లారు నిర్మాణం మరియు అలాగే భరత్ పురి కాలనీలోని సర్వేనెంబర్ 42 లోని పార్కు స్థలం కబ్జాపై ఘాటుగా స్పందిస్తూ, పార్కు స్థలాలు అక్రమ కట్టడాలు ప్రభుత్వ భూమి కబ్జాలకు కొమ్ముకాస్తూ అందిన కాడికి దండుకుంటూ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న పాలకవర్గం ఇలాంటి పలు అక్రమ నిర్మాణాలపై సి డి ఎం ఏ మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ తో జారీ చేసిన నోటీసులు కూడా పక్కకు పెట్టి పట్టించుకోకుండా అక్రమ నిర్మాణదారులకు ప్రోత్సహించడంలో నెంబర్ వన్ స్థానంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ నిదర్శనం అని,ఇలాంటి నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభాకర్ రెడ్డి తో పాటు మాజీ వార్డ్ మెంబర్ పల్లె బాలరాజు గౌడ్ డిమాండ్ చేశారు.






# నవంబర్ 26 న తిమ్మాపూర్ మండల అఖిల పక్షాల సమావేశం...

## – తప్పకుండా హాజరుకావాలని విన్నపం.

**తిమ్మాపూర్ తెలుగు వెలుగు**



ఈనెల 26 న తిమ్మాపూర్ మండలం లోని అన్నీ పార్టీలకు సంబందించిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు సమన్వయ కమిటీ నాయకులు తీర్మానం చేసారు. తిమ్మాపూర్ మండల పోలీస్ స్టేషన్ పక్కన ఉన్నటువంటి బస్ స్టేషన్ ఆవరణలో నెలకొల్పిన బాబా సాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాల పై ఉన్న ముసుగులను తొలగించాలని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుటకు మహాత్మానగర్ లోని తాపాల నృసింహస్వామి ఆలయ ఆవరణలో వివిధ పార్టీలకు సంబందించిన అధ్యక్షులతో, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది.మహనీయులపై ఉన్నటువంటి ముసుగుల తొలగింపు విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం విషయం లో ఐక్య కార్యాచరణ కమిటీ (%జీూజ%) ని ఏర్పాటు చేసుకొని, ఒక నిర్ధిష్టమైన ప్రణాళిక ద్వారా కార్యాచరణ ను రూపొందించుకొనుటకు నవంబర్ 26 న తిమ్మాపూర్ లోని అంబేద్కర్ భవనం లో జరిగే ముఖ్యమైన సమావేశానికి అన్నీ పార్టీలకు సంబందించిన అధ్యక్షులు,ముఖ్య నాయకులు,ప్రజాసంఘాల నాయకులు,తాజా మాజీ ప్రతినిధులు,ప్రజాస్వామ్య వాదులు,మేదావులు తప్పకుండా హాజరు కావాలని సమన్వయ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ సమావేశం లో సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి మాతంగి శంకర్,బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వంతడుపుల సంపత్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్,మాజీ సర్పంచ్ వడ్లూరి శంకర్,సీపిఐ జిల్లా నాయకులు గంగిపెల్లి శంకర్,ఆత్మ కమిటీ మాజీ సభ్యులు పాశం అశోక్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఖమ్మం కృష్ణ,బిఆర్ఎస్ బోయిని తిరుపతి,నాయకులు సంగుపట్ల మల్లేశం,బీజేపీ నాయకులు ఎల్కపల్లి స్వామి, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సమాద్,ఉప్పులేటి రాజు,మాతంగి రాజయ్య, అలవాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి

**- పెద్ద పల్లి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ ప్రధాన ప్రతినిధి**

**తెలుగు వెలుగు**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంధాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు... ఆదివారం పెద్దపల్లి పట్టణంలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు... పెద్దపల్లి పట్టణానికి విచ్చేసిన నరేందర్ రెడ్డి కి స్థానిక యువతభారీ ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు.. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి దఫా ఓటరు నమోదు ప్రక్రియ ముగిసిందని... ఓటరు నమోదు చేసుకోలేకపోయినా పట్టభద్రుల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని నిన్నటి నుండి డిసెంబర్ 09 వరకు అవకాశం కల్పించిందని .. ప్రతి ఒక్క పట్టభద్రుడు విధిగా తమ ఓటును నమోదు చేసుకొని... పట్టభద్రుల సంక్షేమానికి , ఉద్యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక విద్యావేత్తగా నిస్వార్థంగా సేవ చేయడానికి తనకు భారీ మెజారిటీతో గెలిపించాలనికోరారు.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు... ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న హెల్త్ కార్డు తో పాటు మినిమం బేసిక్స్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమాన్యాలు నిధులు విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్న లా ముందుండి నిధుల విడుదలకు సహకరిస్తానని వెల్లడించారు... హైకోర్టు రద్దు చేసిన 4,000 మంది కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు... నిరుద్యోగుల సమస్యల నిర్మూలించేందుకు ఒక సదుద్దేశంతో పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..






# అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న

**మెదక్ జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**

**హత్నూర మండల్ నవంబర్ 24 తెలుగు వెలుగు**

ఈ హత్నూర మండలం సాదుల్ నగర గ్రామంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు హత్నూర మండలం లింగపూర్ గ్రామంలో పుట్టు పంచల మహోత్సంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ కార్యక్రమంలో హత్నూర మండల అధ్యక్షులు క్రిష్ణ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మణిదిప్, శ్రీకాంత్, శరత్ చంద్ర ప్రసాద్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు అశోక్ గౌడ్, శ్రీశైలం, నాయకులు స్వాములు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ గిరిజన ద్రోహి కేటీఆర్ గో బ్యాక్ కేటీఆర్

**మానుకోటలో మెడికల్ కాలేజ్ ఎస్పి ఆఫీస్ కోసం గిరిజనుల భూములు గుంజుకున్నది మీ ప్రభుత్వం కాదా**

**గిరిజన మహిళలను జైలుకు పంపించింది మీ పార్టీ కాదా**

**మహబూబాబాద్ టౌన్ తెలుగు వెలుగు నవంబర్ 24**




అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మానుకోటలో 25వ తేదీన కేటీఆర్ చేపట్టబోయే ధర్నాకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ఎస్పీ ఆఫీస్ భూ బాధితులు అయిన బాబు నాయక్ తండ గిరిజనుల సమక్షంలో గిరిజనులకు మద్దతుగా లంబాడి హక్కుల పోరాట సమితి మానుకోట జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ కేటీఆర్ గో బ్యాక్ అంటూ మానుకోటలో ఎందుకు వస్తున్నావు లగచర్ల లో జరిగిన ఘటనకు మానుకోటలో చేపట్టబోయే ధర్నాకు సంబంధం ఏమిటి? మీరు గిరిజన పక్షాన ఉండి ఉంటే గతంలో మీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బాబు నాయక్ తండ గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న వారసత్వ భూములను మెడికల్ కాలేజీ మరియు ఎస్పీ కార్యాలయం కోసం దాదాపుగా వంద ఎకరాల భూమిని గిరిజన ప్రజల నుండి గుంజుకున్నది మీ పార్టీ కాదా అని ప్రశ్నించారు అప్పుడు మీకు గిరిజనులు గుర్తుకు రాలేదా గిరిజన మహిళలు అని చూడకుండా అర్ధరాత్రి జైలుకు పంపించింది మీరు కాదా అప్పుడు ఎందుకు పరామర్శించడానికి రాలేదు మానుకోట లో ఉన్న మీ ఎమ్మెల్యేలు ఎంపీ మంత్రి గిరిజన భూములను కబ్జా చేసుకుని గిరిజలకు ఇబ్బందులకు గురిచేస్తే అప్పుడు నువ్వు మీ అయ్యా ఏ ఫామ్ హౌస్ లో పడుకున్నారు అని అన్నారు గిరిజనులపై లేని ప్రేమ ఇప్పుడు ఎట్లా గుర్తుకొచ్చింది గిరిజనుల భూములు కోసం గిరిజన వార్డు కౌన్సిలర్ బానోత్ రవి నాయక్ పోరాటం చేస్తుంటే మీ దగ్గరికి వచ్చి కూడా వేడుకుంటే మీరు ఏం చేశారు మీరు హత్య చేపిచ్చింది మీ ప్రభుత్వం కాదా అప్పుడు ఎక్కడ ఉన్నారు మీరందరూ అని ప్రశ్నించారు ప్రశాంతంగా ఉన్న మానుకోట జిల్లాను రణరంగంగా మార్చొద్దని హెచ్చరించారు మానుకోట జిల్లాకు ఒక చరిత్ర ఉంది మానుకోట రాళు అంటేనే దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది కాబట్టి ఖబర్దార్ కేటీఆర్ నీ మానుకోట పర్యటన మానుకో అని హెచ్చరించారు నీ ప్రభుత్వంలో మానుకోటలో గిరిజన రైతులపై జరిగిన ఘటనలపై రేపు సమాధానం చెప్పాలి బాబు నాయక్ తండా ప్రజలకు మహిళలకు క్షమాపణలు చెప్పాలి మీరు పానుకోట లో వస్తే అయ్యేది లేదు పోయేది లేదు మీరు చేసిన ఘనకార్యాలు మానుకోట గిరిజన ప్రజలు గమనిస్తూనే ఉన్నారు గతంలో కూడా మిమ్ములను ఓడిస్తే కూడా నీకు బుద్ధి రావడం లేదు మీ ఇంట్లో నాలుగు ఉద్యోగాలు ఊడిపోగానే గిరిజన ప్రజలు గుర్తుకొస్తున్నారు అని ఎద్దేవా చేశారు

చలో లగచర్ల 26వ తేదీన లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ రామ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన ప్రజలకు మద్దతుగా వారికి న్యాయం జరగడం కోసం కార్యక్రమం చేయడానికి పిలుపునిచ్చారు కేటీఆర్ మీకు ఒకటే సవాల్ విసురుతున్నాం నిజంగా గిరిజనుల పట్ల నీకు ప్రేమ అభిమానం ఉంటే మాతో లగచర్లకు రండి అక్కడ ఉన్న గిరిజన ప్రజలను పరామర్సిద్దాం కానీ ప్రశాంతంగా ఉన్న మానుకోట జిల్లాలో ఉన్న గిరిజనుల మధ్య చిచ్చు పెట్టడానికి వస్తున్నారా అని ప్రశ్నించారు

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్ టౌన్ అధ్యక్షుడు హోథిరం నాయక్ జిల్లా యువజన అధ్యక్షుడు సాయి నాయక్ జిల్లా నాయకులు వినోద్ నాయక్ భూ బాధితులు భూక్య పద్మ భూక్య అమ్మాయి భూక్య అనసూర్య బుజ్జి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించింది

**నేరేడుచర్ల ( తెలుగు వెలుగు ) న్యూస్**



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించింది ఈ సందర్భంగా గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్ భారతీయ జనతా పార్టీ మండల కోశాధికారి మాట్లాడుతూ ఏదైతే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వెళ్లి ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తానని ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నించిన మహారాష్ట్ర ప్రజలు ఏలాంటి మోసాలకు లోను కాకుండా భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి అత్యంత భారీ మెజారిటీతో గెలిపించారు అని అన్నారు ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప మీద కొట్టినట్టు ఉందన్నారు ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలి అని అన్నారు ఇంకా మోసం చేయాలని చూస్తే తప్పకుండా తెలంగాణ ప్రజల బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను దేశంలో ప్రజల కోసం అనేక పథకాలు అమలు చేస్తూ ముందంజలో ఉన్నది మోడీ గారి ప్రభుత్వమే అని అన్నారు

# దేవాదాయ ధర్మాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవస్థానం నంది వనపర్తి

**ఇబ్రహీంపట్నం, 24 నవంబర్ తెలుగు వెలుగు**

రంగారెడ్డి జిల్లా, యాచారం మండలంలోని నంది వనపర్తి గ్రామంలో కార్తీక మాసం పురస్కరించుకొని 25 నవంబర్ 2024 రోజున ఉదయం 10 గంటలకు నుండి మూడు గంటల వరకు శ్రీ ఓంకారేశ్వర స్వామి వారికి అన్నాభిషేకము పంచామృత అభిషేకము ఫలాభిషేకము పుష్పాభిషేకము రత్నాభిషేకము వివిధ అభిషేకాలతో ఎంతో వైభవ్వేతంగా నిర్వహించడం జరుగుతుంది అని కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి యొక్క అన్నభిషేకాన్ని తిలకించి అభిషేకంలో తదుపరి కుంభహారతి, నాగ హారతి, నంది హారతి, సింహ హారతి, ఏక హారతి, మొదలుకొని ద్వాదశ హారతులుఇచ్చేటప్పుడు108 సార్లు భగవాన్ నామస్మరణ చేస్తూ. ఆ పరమేశ్వరుని దర్శిస్తూ అనుగ్రహం పొంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న మహా ప్రసాదాన్ని స్వీకరించి కార్తీక వనభోజనాల లో పాల్గొని స్వామివారి యొక్క కృపకు పాత్రులు కాగలరు అని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పప్పు వెంకట శివకుమార్, కాశ్యపన్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బత్తిన శ్రీనివాస్ రావు, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొనాలని కోరారు.



# విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఆవుల రాజిరెడ్డి

**హత్నూర మండల్ నవంబర్ 24 తెలుగు వెలుగు**

మాసాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 9వ సారి టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది

ఈ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మొదటి స్థానంలో నిలిచిన నిజామాబాద్ జిల్లా జట్టుకు, రెండో స్థానంలో నిలిచిన మెదక్ జిల్లా జట్టుకు, మూడో స్థానంలో నిలిచిన మంచిర్యాల జిల్లా జట్టుకు, మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి బహుమతులు ప్రధానం చేసిన లిపిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల సాఫ్ట్ బాల్ క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**తెలుగు వెలుగు/చిన్న శంకరంపేట నవంబర్ 23**

ఇటీవల అనారోగ్యానికి గురైన చికిత్స పొందుతున్న కర్ణం చంద్రయ్య కూతురు రాధిక కు గత కొన్ని రోజుల క్రితం ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న డాక్టర్ మైనపల్లి రోహిత్ పరామర్శించి శనివారం సీఎం ఫండ్ చెక్కు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ పంపగా కర్ణపు చంద్రయ్య కూతురు రాధిక కు అందజేశారు. ఈ కార్యక్రమంలో,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోండ్ల రామస్వామి, మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శంభుని రాజ్ కుమార్,మైనార్టీ యూత్ షేక్ అక్బర్ మెహిదీన్, నందాల శ్రీనివాస్ ,పి ఎ సి ఎస్ డైరెక్టర్ చైర్మన్ కనకట్ల వెంకటేశం, సాదుల శివ,పాపగారి ముత్యాలు, యట యోగి , మల్కాన్ నరసింహులు గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.



# న్యాయ వాదుల వనభోజనాలు.

**కరీంనగర్ లీగల్ తెలుగు వెలుగు**

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక మాత మాణిక్యేశ్వరి టెంపుల్ లో కరీంనగర్ బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ న్యాయవాది కాచం రమేష్ అధ్వర్యంలో వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రాంరెడ్డి, ఎస్ కిషన్, చక్రధర్, మహేందర్ గౌడ్, అజయ్ చక్రవర్తి, శ్రీనివాస్, శ్రావణ్, జె శ్రీరాములు, కొత్త ప్రకాశ్, పవన్, శివ కుమార్ వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మిక నూతన సంఘం ఎన్నిక

**శంకరపట్నం నవంబర్ 24 తెలుగు వెలుగు:**

ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో నూతన కార్మిక సంఘం ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య తెలిపారు.భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా నూనె రమేష్,కార్యదర్శిగా రేగుల కుమార్,కోశాధికారిగా పల్లె రమేష్, కార్యవర్గ సభ్యులుగా అల్ల ధనుంజయ,పొన్నాల లక్ష్మణ్, మంద చంద్రమౌళి,బండారి భాస్కర్,కొలిపాక రామలింగం,నూనె ఐలయ్య,నూనె సదయ్య,రేగల రాజయ్య,బండి చంద్రయ్య,కొలిపాక శంకర్, సుద్దాల చంద్రయ్య,నూనె సమ్మయ్య లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ నూతనంగా అధ్యక్ష కోశాధికారిగా సభ్యులుగా ఎన్నికైన కార్మిక సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్మిక సంఘానికి కార్మికులు కలిసికట్టుగా పనిచేసి సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.



# తీన్మార్ మల్లన్న టీం మండలం అధ్యక్షునిగా ఎర్రం సంజీవ్ ఏకగ్రీవ ఎన్నిక

**ధర్మారం -తెలుగు వెలుగు నవంబర్ 24**

ధర్మారం తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు గుండేవేణ స్వామి ఆధ్వర్యంలో ధర్మారం మండలం అధ్యక్షుని గా ఎర్రం సంజీవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు కాసిపేట ఉదయ్,జిల్లా నాయకులు అడ్లూరి గంగారాం, పెద్దపల్లి జిల్లా నియోజకవర్గం అధ్యక్షులు, చల్ల సాయికృష్ణ పటేల్, పెద్దపల్లి మండలం అధ్యక్షులు శివదాస్, పాలకుర్తి మండలం అధ్యక్షులు బొప్పు జాషువ, ఉపాధ్యక్షులు వెంకటేష్ సభ్యులు రాజు గౌడ్, అభి గౌడ్, బుపెల్లి ప్రసాద్, ధర్మారం మండల మాజీ వార్డు మెంబెర్ అన్నవేణి మహేందర్, బిసి అజాది యూత్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు శ్రావణ్, ఎమ్మార్పీఎస్ ధర్మారం మండల అధ్యక్షులు మద్దునాల మల్లేశం,ఎమ్మార్పీఎస్ ధర్మారం మండల ప్రధాన కార్యదర్శి శాతరాజుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం


**కమలాపూర్ మార్కెట్ యార్డ్ లో సభ ఏర్పాట్లను**

**పరిశీలించిన వొడితల ప్రణవ్**

**మార్కెట్ కమిటీ పాలకవర్గం తో వొడితల ప్రణవ్ సమావేశం..!**

**తెలుగు వెలుగుకమలాపూర్**

కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ నూతన పాలక కార్యవర్గానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి వొడితల ప్రణవ్ శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ లతో ప్రణవ్ సమావేశం ఏర్పాటు చేసి సూచనలు సలహాలు అందించారు. సోమవారం జరగబోయే ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర ముఖ్య నేతలు హాజరవుతున్న తరుణంలో ఏర్పాట్లను పరిశీలించి ఘనంగా స్వాగతం పలుకుతూ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఝాన్సీ రవీందర్, వైస్ చైర్మన్ ఐలయ్య డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం ద్వారానే బానిస బతుకులకు విముక్తి.

## – రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**నార్సింగి తెలుగు వెలుగు**

భారత రాజ్యాంగం ద్వారా బానిస బతుకులకు విముక్తి కలిగినదని అటువంటి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొట్టాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. టిజి ఓ నేత జెల్ల సుధాకర్, దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) మెదక్ జిల్లా కమిటీ ల అధ్వర్యంలో మెదక్ ఇందిరాగాంధీ స్టేడియంలో 75 ఏళ్ళ భారత రాజ్యాంగ ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య హజరై మాట్లాడుతూ కుల వివక్ష ,నేరాలకు భారత రాజ్యాంగం శిక్షలు వెస్తుందన్నారు. దేశానికి దక్షణ భారత దేశంలో రెండవ రాజధాని వుండాలని బాబాసాహెబ్ ముందు చూపుతో ప్రతిపాదన బాబాసాహెబ్ ముందు చూపు కు నిదర్శనమన్నారు. బోధించు,సమికరించు పోరాడి బానిస సంకెళ్ళ నుండి విముక్తి పొందాలన్నారు.హైకోర్టు న్యాయవాది పొన్నం దేవరాజ్ గౌడ్, మాట్లాడుతు మను అధర్మ శాస్త్రం రాజ్యాంగం గా చెలమణి అయి బహుజనులను చదువుకు,ఉద్యోగాలకు,రాజకీయం అధికారం,సంపద లేకుండా చెసిందన్నారు.తొటి మనిషిని మనిషిగా చూడ నిరాకరించిందన్నారు.డాక్టర్ బి అర్ .అంబేద్కర్ అందించి న భారత రాజ్యాంగం వల్ల విద్య,ఉద్యోగాలు ,సంపద లు వచ్చాయాన్నారు. టిఎన్ జి ఓ సంఘం జిల్లా అధ్యక్షుడు నరేందర్, మాట్లాడు తూ భారత నేటికి కుల,మత వివక్షలు కొనసాగుతున్నాయన్నారు. నిద్రలో వున్న బిసిలు మెల్కోని రాజకీయ అధికారాన్ని సాధించుకొవాలన్నారు.బ్రిటిష్ ప్రభుత్వం తర్వాత బిసి ల కుల గణన జరపలెదన్నారు. ప్రస్తుతం జరుపుతున్న కులగణన ద్వారా మనమెంత మందిమొ జనాభా లెక్కలు బయటకు వస్తాయన్నారు.బిసిలకు విద్య,ఉద్యోగా లలో మాత్రమే రిజర్వేషన్ లు అమలవుతున్నాయని చట్ట సభలలో రిజర్వేషన్ లు లేవన్నారు.ఇడబ్లు ఎస్ రిజర్వేషన్ పేరుతో అధిపత్య కులాలు ఎస్సీ ఎస్టీ, బిసి ల ఉద్యోగాలను దొచుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందన్నారు.భారత రాజ్యంగం వెలుగులో సమసమజా నిర్మాణానికి పునాదులు వెయాలన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మాట్లాడు తు స్వేచ్ఛ,సమానత్వం సొదరభావం ,సామాజిక,ఆర్థిక,రాజకీయ న్యాయన్ని భారత రాజ్యంగం అందించిందన్నారు. కొట్లాది మంది అణగారిన వర్గాల జివితాల్లో వెలుగులు నింపిన 75 ఏళ్ల భారత రాజ్యాంగ ఉత్సవాన్ని పండుగుల నిర్వహించాలన్నారు. రాజ్యాంగ దినొత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.అర్.అంబెద్కర్ కాంస్య విగ్రహ కమిటి అధ్యక్షులు గంగాధర్,బహుజన నాయకులు రాచకొండ వెంకన్న,గౌడ సంఘం నాయకులు బాల్ రాజ్ గౌడ్,తెలంగాణ



సాంఘిక గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, గిరిజన గురుకుల విద్యాలయం ఉపాధ్యాయయరాలు అర్చన కులకర్ణ,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్,జిల్లా కార్యదర్శి దయా సాగర్,వివిధ సంఘాల నేతలు అహ్మద్,బ్యాగరి వేణు,గరుగుల శ్రీ నివాస్,న్యాయవాది సిద్దిరాములు విశ్రాంత ఉపాధ్యాయులు రాధకిషన్,మానయ్య,కుంట బాల్ రాజు,నాగరాజు,నాంపల్లి,బొట్టు నర్సింగ్ రావు,నిజాంపేట మాజీ ఉప సర్పంచ్ బాబు,నాయక్ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.అర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించారు. ఎస్టీ గురుకుల విద్యార్థినిలు సానియా,శ్రీ లత లు రాజ్యాంగ పిఠికను ప్రతిజ్ఞ చెయించారు.ఎస్సీ గురుకుల విద్యార్థిని బార్గవి వార్తలు చదివారు. రాజ్యాంగం పై నిర్వహించిన వ్యాస ,క్విజ్ పొటిల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.మెదక్ జిల్లా కేంద్రం లో అంబేద్కర్ భవనానికి ఎకరం స్థలం కేటాయించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు జెల్ల సుధాకర్, గంగన్న,నరేందర్,బొందుగుల నాగరాజు లు వినతి పత్రం సమర్పించారు. కళాకారుడు మధు అంబేద్కర్ ను స్మరిస్తూ పాటలు పాడారు.

# జోరుగా గుట్కా దందా వార్తలు అనేకం, చర్యలు శూన్యం కరువైన అధికారుల తనికీలు

**మహాదేవపూర్ నవంబర్ 24**

**తెలుగు వెలుగు**

మహాదేవ్ పూర్ మండలం లోని పలు గ్రామాల్లో గుట్కా అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది. కొంతమంది అక్రమార్కులు సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో అక్రమ వ్యాపారాన్ని ఎంచుకున్నారు. నిషేధిత గుట్కా, ఖైనీ, పాన్‌పరాగ్ తదితర ప్యాకెట్లను మంథని చెన్నూర్ గోదావరిఖని తదితర ప్రాంతాల నుంచి సరుకు ఇక్కడకు సరఫరా అవుతుంది. ఇక్కడ కొంతమంది వ్యాపారులు ఆ సరుకును రాత్రిపూట రహస్యంగా కిరాణా షాపులకు చేరవేస్తున్నారు. రిటైల్ వ్యాపారులు కొంతమంది ఆ సరుకును విక్రయిస్తున్నారు. కొంతమంది వ్యాపారులు పై నుంచి వచ్చిన సరుకును గోడౌన్‌లో రహస్యంగా దాచి అవసరమైన వారికి విక్రయిస్తున్నారు. బిస్కెట్లు, నిత్యావసర వ్యాపారం చాటున గుట్కా, ఖైనీ ప్యాకెట్లను సరఫరా చేస్తున్నారు. అత్యధిక ధరలకు విక్రయిస్తున్నప్పటికీ పట్టించుకోకుండా కొనుగోలు చేస్తుండడంతో అక్రమార్కులు లాభాలను ఆర్జిస్తున్నారు.




# కేంద్రబీజేపీ ప్రభుత్వ రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలనువ్యతిరేకించండి.

**- ఈ నెల 26న దేశ వ్యాప్త నిరసనలు.**

**- ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకుందాం.**

**- నిరసనలో పాల్గొనండి - సి ఐటీయూ పిలుపు**

**జన్నారం 24నవంబర్( తెలుగు వెలుగు ).**

సీఐటీయు నాయకులఆధ్వర్యంలో శనివారంమంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నవంబర్ 26న జరిగే దేశ వ్యాప్త నిరసనల కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శిమాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని,కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతుందని ఆరోపించారు.మన జాతీయ సహజ వనరులు,సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు . సామాన్యులకు ఆర్థిక భారాలు, పెట్టుబడుదారులకు కార్పొరేట్లకు, బడా వ్యాపారస్తులకు, లాభాలు కట్టపెట్టే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. అనేక త్యాగాలు, రక్త తర్పణతో పోరాట సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చి సమ్మె హక్కులను కాలరాస్తూ, 12 గంటల పని విధానం అమలులోకి చేస్తుందని ఆరోపించారు.కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెరిగి శ్రమ దోపిడీకి హద్దె లేకుండా చేసిందని,.కేంద్ర బిజెపి ప్రభుత్వ వినాశకర చర్యలను కార్మిక వర్గం,రైతంగం, వ్యవసాయ కార్మిక సంఘం ఐక్యంగా ధీటుగా ఎదుర్కోవాలని రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు.నవంబర్ 25న మండల కేంద్రాల్లో, 26 న జిల్లా కేంద్రాల్లో నిరసనలకు జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ – సంయుక్త కిసాన్ మోర్చా (సీఐటీయు) పిలుపు నిచ్చిందన్నారు.. జిల్లాలోని ప్రజలు రైతులు కార్మికులు యువత విద్యార్థులు కూలీలు సామాజిక, ప్రజా సంఘాల నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కావేరి రవి సిఐటియు జిల్లా నాయకులు, వెంకటేష్, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

**– ధరలు పెంచుతు పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధానాలు నశించాలి.**

**– పైళ్ల ఆశయ్య సీపీ(ఐ)ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు.**

**జన్నారం 24 నవంబర్( తెలుగు వెలుగు)**

సీపీ(ఐ)ఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని చార్వక హాల్ నందు కామ్రేడ్ గోమాస ప్రకాష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అధ్యక్షతననిర్వహించారు. ఈ సమావేశంలో పైళ్ల ఆశయ్య సీపీ(ఐ)ఎం రాష్ట్ర కమిటీ సభ్యులుహాజరై మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలు పక్కదారి పట్టిస్తు, మత విద్వేషాలు రెచ్చగొడుతూ, రాష్టానికి ఇవ్వాలిసిన నిధులు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. కార్పొరేట్లు, పెట్టుబడుదారులు స్వలాభం కోసం ప్రభుత్వ రంగా సంస్థలను అమ్మేయడం జరుగుతుందని,.అదే విదంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు ఊసే లేదని,కేవలం ఆర్టీసీ బస్సు మాత్రమే అమలులో ఉందని,అందులో కూడా కొత్త బస్సులు పెంచకుండా, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ లేదని,దాంతో పాటు కార్మికులకు ఇచ్చిన హామీలు, రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు ఇంకా అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని ఆరభించారు . ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేయాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపి(ఐ)ఎం డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సంకె రవి జిల్లా కార్యదర్శి,ఎర్మ పున్నం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బోడేంకి చందు,గోమాస అశోక్, దుంపల రంజిత్ కుమార్, దూలం శ్రీనివాస్, దాగం రాజారాం,కే. ప్రేమ్ కుమార్, ఉమారాణి, కొండగర్ల లింగన్న పాల్గొన్నారు.



# సేవ చేయడం కోసం వచ్చాను – ఆశీర్వదించండి

- పట్టభద్రులకు బాసటగా నిలుస్తా..
- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- కరీంనగర్ పట్ట భద్రులతో ముఖా- ముఖి సమావేశంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ తెలుగు వెలుగు**

విద్యావంతులు, మేధావులకు వేదికగా శాసనమండలిని మార్చాలనే లక్ష్యం తో ముందుకు సాగుతున్నానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు...ఆదివారం కరీంనగర్ పట్టణంలో పట్టభద్రులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో తనవంతుగా పోరాటం చేస్తానన్నారు..శాసనమండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు.. గతంలో గెలిచినవారు పట్టించుకోలేదని, నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలోని నిరుద్యోగు లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తా అన్నారు...– రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు...తనను సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికి ఇవన్నీ తీస్తానని అన్నారు... రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు...రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు ..317 %+.ా% తో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు..ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు..అదేవిధంగా రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు కృషి చేస్తానన్నారు..నగదు రహిత హెల్త్ స్కీంను అమలు చేసి ఉద్యోగులు పడే ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.... పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని. దీని ద్వారా 3వేల గంటల నిడివి గల నాణ్యమైన బోధన ఉద్యోగార్థులకు అందిస్తామన్నారు. దీనిని నిరుద్యో గులు ఉపయోగించుకుని రాబోవు ఉద్యోగ పరీక్షలలో విజయం సాధించాలన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నయని......ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని, దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉచితంగా కోచింగ్ అందిస్తున్నామని, నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్ని కల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. దీని కోసం కరీంనగర్, ఆదిలాబాద్, నిజామా బాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది పట్టభద్రులను కలిశానన్నారు.... మరోవైపు ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్, రీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నీంటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.



# బెల్ట్ దందాకు బ్రేక్ లేదా – యాదేచ్చగా మధ్యం విక్రయాలు

## – మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం

**మహాదేవపూర్ నవంబర్ 24**

**తెలుగు వెలుగు**

మహాదేవ్ పూర్ మండల వ్యాప్తంగా విచ్చల విడిగా మద్యం బెల్టు షాపులు పల్లె ప్రజలను మత్తులో ముంచుతున్నారు ఎక్సైజ్ అధికారులు మాత్రం బెల్టుషాపుల వద్దకు వెళ్లి మద్యం ఎందుకు విక్రయిస్తున్నారని అడిగిన పాపాన పోలేదని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా మహిళలు మాట్లాడుతూ ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంతో జోరుగా నడుస్తున్న మద్యం బెల్ట్ షాపుల దందా మండల పరిధిలో ప్రతి పల్లెలో జోరుగా విక్రయిస్తున్నారని పల్లెలోని మారుమూల గ్రామాలు కూడా మత్తులో జోగుతున్నాయి అని అక్కడ మహిళలు పేర్కొన్నారు నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తు అనేకమంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి కూలి నాలి చేసిన డబ్బులు ఇంటిలోకి తీసుకురావడం లేదని కష్టపడిన డబ్బులు సరిపోక అప్పులు చేసి తాగడంతో మా కుటుంబాలు వీధిపాలు అవుతున్నాయని చేతిలో డబ్బులు లేక ఇంటికి వచ్చి మమ్మల్ని చితక బాదుతున్నారని గ్రామాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ ఉంటే మద్యం బెల్టు షాపులను నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు ఒకవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవనం ఉపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ట్ షాపులు పల్లె ప్రజలను మత్తులో ముంచుతున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదని బహిరంగంగా ప్రజల ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టి మహాదేవపూర్ మండల వ్యాప్తంగా మద్యం బెల్టు షాపులను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులను కోరుతున్నారు. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా అని వేచి చూడాల్సి ఉంది..




# మాదిగల ఆత్మీయ సమ్మేళనం

- సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు
- మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు ఇంజమూరి లలిత మాదిగ

**తెలుగు వెలుగు/ నవంబర్ 24**

**మిర్యాలగూడ**

మాదిగ, మాదిగల – ఉప కులాల ఆత్మీయ సమ్మేళనం సభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున తరలివచ్చి న, మాదిగ సోదరులకు, మాదిగ మహిళల కు,వివిధ హోదాలలో, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఎస్ సి లలో, జనాభా ప్రాతిపదిక న వర్గీకరణ జరిగినప్పుడే, మాదిగ బిడ్డలకు, రిజర్వేషన్ ఫలాలు అంది ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని. ఉద్యోగం పొందడం, రిజర్వేషన్ పొందడం మనకు రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ కల్పించిన హోక్కు అని మానవాట మనకు దక్కాలంటే

ఎస్ సి, వర్గీకరణ జరగాలని, అందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని. లేని పక్షం లో, (ఎమ్ ఆర్ పి ఎస్ ) ఆధ్వర్యంలో ఉద్యమాలు తప్పవని, మాదిగల పక్షాన, మిర్యాలగూడ మహిళా కాంగ్రెస్ పార్టీ, ఉపాధ్యక్షురాలు ఇంజమూరి లలిత మాదిగ మాట్లాడారు. కార్యక్రమం లో, మామిడి నాగమని, ఎలీషా, చిత్రం ఉమా తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమం

## – నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం, 24 నవంబర్ తెలుగు వెలుగు**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని తుర్క యంజాల్ మాసబ్ చెరువు, ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు లో ఉచిత చేప పిల్లలను విడుదల చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , ఈ కార్యక్రమం లో ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి పూర్ణిమ, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి,వైస్ చైర్మన్ లు గుండ్ల పల్లి హరిత, బర్ల మంగ,స్థానిక మత్స్యకారుల సంఘం నాయకులు, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, జెర్కని బాలరాజ్, కౌన్సిలర్ లు నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, మున్సిపల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం నేడే

- మార్కెట్ యార్డ్ లో సభ ఏర్పాట్లను పరిశీలించిన వొడితల ప్రణవ్
- హాజరుకానున్న బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మార్కెట్ కమిటీ పాలకవర్గం తో వొడితల ప్రణవ్ సమావేశం..!

**తెలుగు వెలుగుకమలాపూర్**

కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ నూతన పాలక ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం జరుగుతున్నట్లు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ తెలిపారు కార్యవర్గానికి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానునట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ లతో ప్రణవ్ సమావేశం ఏర్పాటు చేసి సూచనలు సలహాలు అందించారు.ఇతర ముఖ్య నేతలు హాజరవుతున్న తరుణంలో ఏర్పాట్లను పరిశీలించి ఘనంగా స్వాగతం పలుకుతూ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఝాన్సీ రవీందర్, వైస్ చైర్మన్ ఐలయ్య డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 26న దేశవ్యాప్త నిరసనలను జయప్రదం చేయండి.

**జన్నారం 24 నవంబర్ ( తెలుగు వెలుగు**

కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల 26న దేశవ్యాప్త నిరసనల కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారంజన్నారం మండల కేంద్రంలోని శ్రీలంక కాలనీలో నవంబర్ 26న జరిగే దేశవ్యాప్త నిరసనల కరపత్రం విడుదలచేశారు.

ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండగుర్ల లింగన్న మాట్లాడుతూ, కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని, బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంబనలను తాకట్టుపెడుతున్నదని, నిత్యం స్వదేశీ జపం చేస్తూ, విదేశీ సంస్థలకు సాగిల పడుతుందని, మన జాతీయ సంపదను, వనరులను లూటీ చేస్తుందని, అనేక త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడలుగా మార్చి సమ్మె హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వ వినాశకర విధానాలను కార్మిక వర్గం,రైతులు , వ్యవసాయ కార్మికులు నవంబర్ 25న మండల కేంద్రాల్లో,26నజిల్లా కేంద్రాల్లోనిరసనలుతెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కామ్రేడ్ అంబటి లక్ష్మణ్, కే బుచ్చయ్య, సువర్ణ లక్ష్మి పాల్గొన్నారు



# లిమ్స్ హాస్పిటల్ కి ప్రత్యేక ధన్యవాదాలు –తెలిపిన కోడూరి రమేష్ దంపతులు

**తెలుగు వెలుగు**

రంగారెడ్డి జిల్లా, మంచల్ మండల్ ఆరుట్ల గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ బుగ్గలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఇబ్రాయింపట్నం మాండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ ప్రవలిక దంపతులు ఈ సందర్భంగా అక్కడే గత పది రోజులుగా సుమారుగా రోజుకు రెండు వందల మందికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న లిమ్స్ హాస్పిటల్ బృందాన్ని అభినందించిన ఇబ్రాయింపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ. బుగ్గరామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులకు ఉచిత సేవలు చేయడం చాలా సంతోషకర మైన విషయం అని లిమ్స్ హాస్పిటల్ బృందం పేదలకు తక్కువ డబ్బులు తీసుకొని ప్రజలకు సేవలు చేయాలి అని గ్రామాల్లో కూడా ఉచిత వైద్య సేవలు అందించాలని లిమ్స్ హాస్పిటల్ బృందాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీర్ల వెంకటేష్, శంకర్, లిమ్స్ హాస్పిటల్ బృందం తదితరులు పాల్గొన్నారు.





# మహేంద్ర తార్ ద్విచక్రవాహనం డీ యువకుడికి గాయాలు

**తెలుగు వెలుగురుద్రంగి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని బస్టాండ్ ముందు %ూ08న్%0189 నంబర్ గల మహేంద్ర తార్ వాహనం %ూ03జు=%2662 ద్విచక్రవాహనం ఢీకొనగా బైక్ పై ఉన్న మహ్మద్ ఉమార్ కు తీవ్రగాయాలయ్యాయి.స్థానికులు గమనించి గాయాలపాలైన యువకుడిని కార్ లో ఆసుపత్రికి తరలించారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.రుద్రంగి మీదుగా వెళ్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రమాద స్థలంలో కాన్వాయ్ అపి వివరాలు అడిగి తెలుసుకుని గాయాలపాలైన యువకుడిని నిమ్స్ ఆసుపత్రికి తరలిస్తే అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందేలా చూస్తానని తెలిపారు.అలాగే సెంట్రల్ లైటింగ్ డివైడర్లపై కట్టిన ఫ్లెక్సీ లతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ములములుపుల వద్ద కట్టిన ఫ్లెక్సీలను తొలగించాలని వాహనదారులు కోరారు....



# రాష్ట్రము చివరిలో ఉన్న చింతలపాలెం మండలాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతా.........

**అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇల్లులు......**

**మూడు దశబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకొన్ని చూసుకుంటున్నారు....**

**చింతలపాలెం మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకి, రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన**

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**తెలుగు వెలుగున్యూస్ హుజూర్నగర్ :**

రాష్ట్రము చివరలో ఉన్న చింతలపాలెం మండలాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతానని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం చింతలపాలెం మండల కేంద్రంలో2.62 కోట్ల రూపాయలతో నిర్మించే తహసీల్దార్ కార్యాలయం, 2.98 కోట్ల రూపాయలతో నిర్మించే మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం,2.38 కోట్ల రూపాయలతో నిర్మించే పోలీస్ స్టేషన్ కార్యాలయాల భవనాలకు అలాగే 10 కోట్ల రూపాయలతో మేళ్లచెరువు నుండి చింత్రియాల రోడ్డుకి మేళ్లచెర్వు నుండి 8.6 కి. మీ రోడ్డు బలపర్చటం, 1.4 కి. మీ రోడ్డు వెడల్పు చేసే నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ముందుగా చింతలపాలెం మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు మూడు దశబ్దాలుగా నన్ను గుండెల్లో పెట్టుకొన్ని చూసుకుంటున్నారని వారికి అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేసేందుకు నేడు నూతన కార్యాలయాల నిర్మాణ పనులకు అలాగే రోడ్లకి శంకుస్థాపన చేయటం నాకు చాల సంతోషంగా ఉందని అన్నారు. నేను మొదటి సారి ఎమ్మెల్యే గా గెలిచినప్పుడు ఈ ప్రాంత అభివృద్ధి కోసం రోడ్లు వేపించానని, లిఫ్ట్ ఇరిగేషన్ ల ద్వారా రైతులకి సాగు నీరు వసతి ఏర్పాట్లు చేశామని అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ని తీసుకొచ్చి అంబేద్కర్ విగ్రహం అలాగే అభివృద్ధి పనులు ప్రారంభించుకున్నామని గుర్తు చేశారు. రాష్ట్రము లో ప్రజా ప్రభుత్వం నడుస్తుందని అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇల్లులు నిర్మిస్తామని తెలిపారు.

మీ జీవితాలు బాగుపడి మీ కుటుంబాలు సంతోషంగా ఉండేందుకు ఈ ప్రాంతాన్నికి అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేసి అభివృద్ధి పర్చి ప్రజల ఆస్తులు రెట్టింపు చేసేందుకు మీ ఉత్తమన్న నిరంతరం కృషి చేస్తాడని మంత్రి అన్నారు.

తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు, సంక్షేమ అభివృద్ధి పనులు వేగంగా అందుబాటులోకి తెచ్చేందుకు మంత్రి గారు ప్రత్యేక చొరవ



తీసుకొని ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు 80,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించటం జరిగిందని 48 గంటలలో రైతులకు 100 కోట్ల రూపాయలు జమ చేయటం జరిగిందని తెలిపారు. చింతలపాలెం మండలంలో సి సి ఐ ద్వారా రెండు ప్రత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలుంటే పరిష్కరిస్తామని అన్నారు.

అనంతరం కిష్టాపురం క్రాస్ రోడ్ వద్ద 15 కోట్ల రూపాయలతో పి ఆర్ సిమెంట్ క్రాస్ రోడ్డు నుండి కిష్టాపురం క్రాస్ రోడ్డు వరకు 10.5 కి. మీ. లు రోడ్డు వెడల్పు చేసే పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులకు సూచించారు.అలాగే లిఫ్ట్ లకి సంబందించిన ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకి తెలియపరిస్తే మరమ్మత్తులు చేపిస్తానని మంత్రి హామి ఇచ్చారు

ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పి నాగేశ్వరావు,హుజూర్నగర్ ఆర్ డి ఓ శ్రీనివాసులు,ఆర్ %డ% బి ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, ఈ ఈ సీతారాం,డి ఈ పవన్ కుమార్, ఎ ఈ సతీష్ కుమార్, , తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ భూపాల్ రెడ్డి,ఆర్ ఐ వాసుదేవరావు, అధికారులు,సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కంఠ మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం 24 నవంబర్ తెలుగు వెలుగు**


రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పోచారం గ్రామంలో కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట సురమాంబ దేవి, వన ఎల్లమ్మ, వన మైసమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి, ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ. గౌడన్నల కుల దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి (కాటమయ్య) చల్లని దీవెనలతో ప్రజలందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి ని ఆశీర్వదించిన వేద పండితులు, ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు చింతాకుల శివ గౌడ్, పెంటయ్య, ప్రభాకర్, కిషోర్ భాను, సాయి, గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన మంకాల శేఖర్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, 24 నవంబర్ తెలుగు వెలుగు**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి, శనివారం రోజున కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్నం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రం లో నర్సింగ్ కాలేజ్ ఏర్పాటు

**ఇబ్రహీంపట్నం, 24 నవంబర్**

**తెలుగు వెలుగు**



రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం అమీర్ పెట్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే మొదట విద్యా ఉద్యోగ వైద్యం దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్లుగా నార్సింగ్ హెూమ్ కాలేజ్ మహేశ్వరం నియోజకవర్గంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మారెడ్డి, చేస్తున్న కృషికి మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు. నిజమైన ప్రజా సేవకులు అని కొనియాడుతున్నారు నర్సింగ్ హెూమ్ కాలేజ్ మహేశ్వరం నియోజకవర్గానికి రావడం చాలా సంతోషకరమైన విషయం అని హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు ఏ రాజేందర్ అమీర్పేట గ్రామ శాఖ అధ్యక్షులు మహేశ్వరం మండల సీనియర్ నాయకులు.

# త్వరలో భవన నిర్మాణ కార్మికుల మహాసభ

## జై స్వరాజ్ పార్టీ నాయకుడు గోల్కొండ రత్నం వెల్లడి

**తెలుగు వెలుగు, షాద్ నగర్, నవంబర్ 25:**

త్వరలో జై స్వరాజ్ పార్టీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల మహాసభను నిర్వహించాలని జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించినట్లు ఆ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం వెల్లడించారు. కాంగ్రెస్ పాలనలో భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత కార్మికుల పరిస్థితి చాలా దారుణంగా మారిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్లోని మెట్టు గూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో జరిగిన ట్రేడ్ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశంలో రత్నం మాట్లాడుతూ వలస కార్మికుల వల్ల స్థానిక అసంఘటిత కార్మికుల ఉపాధి అవకాశాలు తగ్గాయని అన్నారు. మరోవైపు కనీస వేతనం భవన నిర్మాణ కార్మికులకు అందడం లేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే భవన నిర్మాణ కార్మికులకు సొంతింటి కళ నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ త్వరలో హైదరాబాద్లో మహాసభ నిర్వహించనున్నామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జై స్వరాజ్ పార్టీ ఇంఛార్జి మార్ల ఆంజనేయులు, జై స్వరాజ్ పార్టీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కృష్ణ నాయక్, ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ నాయకులు జయరాజ్, ముక్క కనక స్వామి, గూడెపు రాజు, వోడికల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆలేరు సోషల్ మీడియా కన్వీనర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## మాజీ మంత్రి హరీష్ రావు

## మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద బిక్షమయ్య గౌడ్

**తెలుగు వెలుగు ఆలేరు మండలం నవంబర్24**

ఆలేరు నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మరియు,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,యువసేన ప్రెసిడెంట్ ఎండీ అన్వర్ పుట్టినరోజు రోజు సందర్బంగా జననేత, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యేలు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ ని కలిసి ఆశీస్సులు పొందడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్బంగా అన్వర్ తాను బి ఆర్ పార్టీ లో చేసే కార్యక్రమాలను వారికి వివరించారు. మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే లు తను పార్టీకి చేసే సేవ కార్యక్రమాలను అభినందించి తనకు మంచి రాజకీయ భవిష్యత్ అందిస్తానని మాట ఇచ్చారని అన్నారు. అన్వర్ ను షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష జూట మాటలను సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు తిప్పి కొట్టి ప్రజలను చైతన్యవంతులుగా చేసే అన్వర్ అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా దీవించారు.







# ప్రజల సమస్యల పరిష్కారానికి సర్వే దిక్సూచి లా పని చేస్తుంది....

## సర్వేని సద్వినియోగం చేసుకోవాలి....

## కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి

**గండిపేట,నార్సింగి:**

**తెలుగు వెలుగు**




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల గణనకు ప్రజలు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని నార్సింగి మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. ప్రజలకు కావలసిన అవసరాలను గుర్తించటంలో సర్వే ప్రభుత్వానికి ఓ దిక్సూచి లా పని చేస్తుందన్నారు.

నార్సింగి పురపాలక పరిధిలోని ప్రజాప్రతినిధులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్, మహిళాసంఘాలు ,యువజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు ప్రతి ఒక్కరూ తమ వివరాలతో కూడిన సమాచారం ఎన్యూమరేటర్ లకు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వేలో ఇప్పటి వరకు సమాచారం నమోదు చేసుకొని వారు రేపు అనగా సోమవారం 25.11.2024 లోపు మీ ఇంటికి వచ్చే ఎన్యోమరెటర్ లకు తమ కుటుంబ వివరాలు అందించాలని కోరారు. అల కుదరని వారు పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్ 9550316600 ,7660031833 నంబర్లకు కాల్ చేసి వివరాలు సమర్పించాలన్నారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690